

రుషికొండలో దాదాపు రెండు దశాబ్దాల కిందట ఐటీ పార్క్ ఏర్పాటు

సమస్యలు పార్క్

ఇప్పటికీ సమకూరని మౌలిక వసతులు

- అరకొరగా బస్సులు
- తరచూ విద్యుత్ సమస్య
- పనిచేయని సీసీ కెమెరాలు
- నగరానికి ఐటీ మంత్రి వచ్చేలోగా సమస్యలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశాలు



ఐటీ పార్క్‌లో కంపెనీలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రుషికొండలో ఐటీ పార్కు ఏర్పాటై రెండు దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ మౌలిక వసతులు పూర్తి స్థాయిలో లేవు. ఇక్కడ హిల్-1, హిల్-2, హిల్-3లపై ఇరవై కంపెనీలు వరకూ నడుస్తుండగా వాటిలో సుమారు పది వేల మంది పనిచేస్తున్నారు. వీరిలో ఆరు వేల మంది వర్క్ ఫ్రమ్ హోం విధానంలో పనిచేస్తుండగా, ఇంకో నాలుగు వేల మంది రోజూ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వెళుతున్నారు. ఇక్కడ మూడు షిఫ్టుల్లో కంపెనీలు పనిచేస్తున్నాయి.

ఐటీ పార్కుకు బస్సులు నడపాలని అసోసియేషన్ చాలాకాలంగా కోరుతోంది. కానీ ఆర్టీసీ అధికారులు సరిపడా వేయడం లేదు. ప్రస్తుతం గాజువాక నుంచి రెండు, ద్వారకా నగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రెండు బస్సులు ఐటీ పార్కుకు వెళుతున్నాయి. వీటిలో మూడు బస్సులు జాతీయ రహదారి పైనుంచి పీఎం పాలెం కారు షెడ్ (వుడా మిథిలాపురి కాలనీ), సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మీదుగా సింబియోసిస్ వద్ద లాస్ట్ బస్టాప్ వరకు వెళుతున్నాయి. మరొక బస్సు గాయత్రి ఆస్పత్రి వద్ద మలుపు తీసుకొని మారికవలస హరిత అపార్టుమెంట్స్ మీదుగా వెళుతోంది. ఒకటి ఇన్ఫోసిస్ పేరుతో నడుస్తూ ఐటీ పార్కు జంక్షన్ వద్దే ఆగిపోతుంది. అయితే ఉదయం తొమ్మిది గంటలకు అన్నీ ఒకసారి వచ్చి వెళ్లిపోతున్నాయని, తిరిగి సాయంత్రం ఆరు గంటలకు వచ్చి అందరినీ ఎక్కించుకుంటున్నాయని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. డే షిఫ్ట్ తప్ప ఇతర షిఫ్టుల వారికి బస్సు సదుపాయం ఉండడం లేదని, కనీసం రోజుకు మూడు, నాలుగు ట్రిప్పులు



వేయాలని కోరుతున్నారు. అలా వీలు కాకపోతే కనీసం కారు షెడ్ జంక్షన్ నుంచి అయినా ఐటీ పార్కు వరకైనా నడపాలని అడుగుతున్నారు. ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్, కలెక్టర్ హరీంధిర ప్రసాద్‌ల సమక్షంలో ఇటీవల జరిగిన సమావేశంలో దీనిపై సుదీర్ఘ చర్చ నడిచింది. నగరం నుంచి అయితే బస్సులు నడుపుతామని, కారు షెడ్ జంక్షన్ నుంచి ... మిగతా 6వ పేజీలో

పనోరమ హిల్స్‌లో భారీ చోరీ

30 తులాల బంగారం, రూ.10 లక్షల నగదు అపహరణ

గురువారం రాత్రి ఘటన?



విల్లాలో చెల్లాచెదురుగా పడి వున్న వస్తువులు

ఎండాడ, ఆగస్టు 9:

ఎండాడ పనోరమ హిల్స్‌లోని ఓ విల్లాలో భారీ చోరీ జరిగింది. సుమారు 30 తులాల బంగారం, రూ.10 లక్షల నగదు అపహరణకు గురైనట్టు పీఎం పాలెం పోలీసులు తెలిపారు. వారు చెప్పిన వివరాలు ప్రకారం... పనోరమ హిల్స్‌లో (విల్లా నంబర్ 43 ఏ) అపోలో హాస్పిటల్ వైద్యుడు కె. వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి కేజీహెచ్ వైద్యురాలు సంధ్యాదేవి కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భీమవరం బయలుదేరి వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం తిరిగి వచ్చేసరికి ఇంట్లో సామగ్రి అంతా చిందరవందరగా పడేసి ఉంది. చోరీ జరిగినట్టు గుర్తించి పీఎం పాలెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు క్లూస్ టీమ్‌తో విల్లాకు చేరుకున్నారు. సీసీ పుటేజ్‌ను పరిశీలించడం తో పాటు సెక్యూరిటీని, స్థానికులను విచారించారు. చోరీలో సుమారు 30 తులాల బంగారం, 10 లక్షల నగదు అపహరణకు గురైనట్టు పోలీసులు చెబుతున్నారు. గురువారం రాత్రి ఈ సంఘటన జరిగినట్టు భావిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నేర పరిశోధన విభాగం ఏడీసీపీ మహేష్, ఏసీసీ వెంకట్రావు, సీఐ రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా అత్యధిక భద్రత ఉండే విల్లాలో దొంగతనం జరగడంతో అక్కడ నివాసం ఉంటున్నవారు భయాందోళన చెందుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై కూటమి కసరత్తు

తేలని అభ్యర్థి

- సీఎంతో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతల సమావేశం
- గెలుపు ఖాయమన్న కొందరు...పోటీకి దూరంగా ఉంటే మంచిదన్న మరికొందరు
- పోటీ/అభ్యర్థి ఎంపికపై ఆరుగురితో కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):

ఎమ్మెల్సీ (స్థానిక సంస్థల కోటా) ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎంపిక ఇంకా కొలిక్కిరాలేదు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశం జరిగింది. నేతల అభిప్రాయాలు తెలుసుకున్న అనంతరం ఉమ్మడి జిల్లాలో పార్టీల బలాబలాలపై చంద్రబాబునాయుడు చర్చించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించామని, అదే ఊపుతో ఎమ్మెల్సీ పదవిని గెలుచుకుంటామని కొందరు నాయకులు చెప్పారు. అభ్యర్థి ఎవరైనా గెలుస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వైసీపీకి చెందిన చాలామంది సభ్యులు కూటమికి మద్దతు తెలిపారని వివరించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను వైసీపీ ఉత్తర భారతదేశ యాత్రకు తీసుకువెళ్లిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అయితే వైసీపీతో పోల్చితే కూటమికి తక్కువ ఓట్లు ఉన్నాయని పేర్కొంటూ పోటీకి దూరంగా ఉంటే మంచిదని మరికొందరు అభిప్రాయపడ్డారు. దీంతో నేతలంతా మరోసారి కూర్చుని పోటీ/అభ్యర్థిపై తేల్చాలని అధినేత సూచించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుని తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్‌బాబు, విష్ణుకుమార్‌రాజులతో కమిటీని ఏర్పాటుచేశారు. సీఎంతో సమావేశానికి పల్లా శ్రీనివాసరావు, హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్‌రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, సుందరపు విజయకుమార్, విశాఖ, అనకాపల్లి ... మిగతా 6వ పేజీలో

రైల్వే స్టేషన్లలో డిజిటల్ పేమెంట్లు

- ఎట్టకేలకు అందుబాటులోకి తీసుకువచ్చిన అధికారులు
- చిల్లర సమస్యకు పరిష్కారం

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):

వాల్తేరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలో డిజిటల్ పేమెంట్ విధానం అమలులోకి తీసుకువచ్చినట్టు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సందీప్ శుక్రవారం తెలిపారు. ఈ-టికెట్ బుకింగ్ సమయంలో మాత్రమే ఇప్పటివరకూ ఆన్‌లైన్ పేమెంట్ జరుగుతోంది. రైల్వే స్టేషన్‌కు వెళ్లి ఏ రైలుకు టికెట్ తీసుకున్నా నగదు మాత్రమే తీసుకుంటున్నారు. డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా స్టేషన్లలో వాటిని అనుమతించలేదు. ప్లాట్‌ఫారం టికెట్ కూడా నగదు ఇచ్చి తీసుకోవలసిన పరిస్థితి. విశాఖ రైల్వే స్టేషన్‌కు రద్దీ ఎక్కువ. రిజర్వేషన్ లేని బోగీలలో ఎక్కేవారు సరిగ్గా రైలు వచ్చే సమయానికి కౌంటర్ వద్దకు వెళ్లి టికెట్ తీసుకుంటారు. అక్కడ క్యూ కొద్దిగా ఎక్కువగానే ఉంటుంది. ఇదే సమయంలో చిల్లర సమస్య తలెత్తుతోంది. పూర్తిగా చిల్లర కావాలంటే...మీరే తగినంత మొత్తం తెచ్చుకోవాలంటూ ప్రయాణికుల వద్ద సిబ్బంది టికెట్ లాగేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక్కోసారి రైలు వెళ్లిపోతుందనే ఆత్రంలో ప్రయాణికులు చిల్లరను వదులుకుం టున్నారు. ఈ విధంగా టికెట్ కౌంటర్లలో ఉండేవారికి రోజుకు వేయి నుంచి రెండు వేల రూపాయలు మిగులుతుంటుందని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు వాల్తేరు డివిజన్ అధికారులు డిజిటల్ పేమెంట్ విధానం అందుబాటులోకి తెచ్చారు. ప్రతి కౌంటర్‌లో క్యూఆర్ కోడ్ స్కానర్‌ను పెట్టారు. దానిని యూపీఐ నంబరు కలిగిన ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా చెల్లించవచ్చు. వాల్తేరు డివిజన్‌లో ఇప్పటివరకు 66 స్టేషన్లలో వీటిని పెట్టామని సందీప్ తెలిపారు.



టిక్కెట్ కౌంటర్‌లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్

పేపర్‌లెస్ టికెట్లు కూడా

ప్రయాణికులు క్యూలో నిల్చోకుండా ఆన్‌లైన్‌లో పేపర్‌లెస్ టికెట్ కొనుగోలు ... మిగతా 6వ పేజీలో

కాలుష్యంపై కన్నెర్ర

పోర్టులో కాలుష్యం తగ్గించాల్సిందే



- బొగ్గు, ఇతర ధూళి కారక దిగుమతులు షెడ్‌లలో నిల్వ చేయాల్సిందిగా పోర్టుకు పీసీబీ ఆదేశం
- ఆరుబయట నిల్వ చేస్తే టార్పాలిన్లు కప్పాలి
- ఇంకా స్పింక్లర్లతో నీటిని చల్లాలి
- బొగ్గు రవాణా సమయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- అచ్యుతాపురం సెజ్‌లో వసంత్ కెమికల్స్‌లో ప్రమాదంపై విచారణ
- సెజ్ ప్రధాన ద్వారం వద్ద సీసీ కెమెరాలు, చెక్‌పోస్టు ఏర్పాటు
- పరవాడ రాంకీ ఫార్మా సిటీ చుట్టుపక్కల ద్రవ వ్యర్థాల పారబోతపై దృష్టి

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):

విశాఖ నగరంలో కాలుష్యం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించడంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్రమత్తమైంది. నగరంతోపాటు పరిసరాల్లో ప్రతి పరిశ్రమలో కాలుష్య ఆడిట్ నిర్వహిస్తామని మంత్రి చెప్పడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. కాలుష్యం తగ్గించేందుకు చర్యలు తగిన చేపట్టాల్సిందిగా విశాఖ పోర్టు అధికారులను పీసీబీ ఆదేశించింది.

విజయవాడలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో శుక్రవారం విశాఖ పోర్టు అధికారులు, మరికొన్ని పరిశ్రమల ప్రతినిధులతో లీగల్ హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టు నుంచి వెలువడుతున్న ధూళి తీవ్రతను పీసీబీ అధికారులు ప్రస్తావించారు. వారు చెప్పిన సమాచారం ప్రకారం...విశాఖ పోర్టుకు ఏటా 26 వేల మిలియన్ టన్నుల బొగ్గు, మరికొన్ని ధూళి ప్రేరిత ఖనిజాలు, ఎరువులు దిగుమతి అవుతాయి. ప్రధానంగా బొగ్గు దిగుమతి, తరువాత రవాణా సమయంలో ధూళి చెలరేగి నగరం పైకి వస్తోంది. నౌకల నుంచి నేరుగా కన్వెయర్ బెల్టు ద్వారా యార్డులోకి బొగ్గు దిగుమతి అవుతున్నా వాటిపై టార్పాలిన్లు కప్పి ధూళి రేగకుండా చర్యలు తీసుకోవడంలో అంత శ్రద్ధ చూపడం లేదు. బొగ్గు నిల్వ కోసం పోర్టు ఇప్పటికే 50 వేల టన్నుల సామర్థ్యం కలిగిన ... మిగతా 6వ పేజీలో

1 నుంచి హెల్మెట్ తప్పనిసరి

- లేనిపక్షంలో మూడు నెలలు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్, రూ.1,035 జరిమానా
- వాహన చోదకుడితోపాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా ధరించాలి



సిరిపురం, ఆగస్టు 9: ద్విచక్ర వాహన చోదకుడితోపాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి తప్పనిసరిగా హెల్మెట్ (బీఐఎస్ మార్క్) ధరించాలని విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడపడం ప్రాణాంతకమన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తికి జరిమానా విధించ డంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలలు సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనం నడిపే వ్యక్తి, వెనుక కూర్చున్న వ్యక్తి... ఇద్దరిలో ఏ ఒక్కరు హెల్మెట్ ధరించకపోయినా రూ.1,035 జరిమానా విధించనున్నట్టు ఆ ప్రకటనలో తెలి పారు. నగర ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే బీఐఎస్ మార్క్ స్టాండర్డ్ లేని హెల్మెట్‌ల అమ్మకందారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

15న విశాఖలో రెవెన్యూ మంత్రి జెండా ఆవిష్కరణ - వార్త 6వ పేజీలో

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,

9985411639

ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.

9985411029

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007

కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను ఆగస్టు 20, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	వినియోగదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068705017678	[illegible]
068705017307	బోయ శ్రీనివాసులు
శాఖ పేరు: అమలాపురం	
044105009906	మొహమ్మద్ అన్వార్ ఇమాన్
044105009910	మహ్మద్ అన్వార్ ఇమాన్
శాఖ పేరు : అనంతపురం	
043905017593	అంప గోని పరందాము
043905017403	[illegible]
043905017363	బి అశ్వర్థ నారాయణ
043905016628	నాను బాబు వెంకట రామదేవ ప్రసాద్
శాఖ పేరు: అనంతపురం - బళ్లారి రోడ్డు	
460405000043	[illegible]
శాఖ పేరు: అనంతపురం-రామ్ నగర్	
355105003202	[illegible]
355105003165	[illegible]
శాఖ పేరు: ఆళ్లగడ్డ	
067705016750	[illegible]
067705016107	శెటలి నాగేంద్ర రెడ్డి
067705015181	శెటలి మణి మంజుల
శాఖ పేరు: బండిఆత్మకూరు	
307105000733	[illegible]
శాఖ పేరు: బొబ్బిలి	
395605002712	[illegible]
శాఖ పేరు: బొల్లవరం-నంద్యాల	
306805000474	[illegible]
శాఖ పేరు: కడప	
067405013541	[illegible]
067405012880	చింతకుంట భాస్కర్ రెడ్డి
067405010373	సుందరి శివమ్మ
067405009700	గుడిబాల రామ ప్రసాద్ రెడ్డి
శాఖ పేరు: ధర్మవరం	
103405015371	[illegible]
శాఖ పేరు: కదిరి-ఉంతకల్లు	
436905000721	[illegible]
శాఖ పేరు: కదియం	
440905001553	[illegible]
శాఖ పేరు: కదిరి	
395405003142	తిరుమలశెట్టి [illegible]
395405003188	తిరుమలశెట్టి [illegible]
395405003131	ఎం. మంజునాథ రెడ్డి
శాఖ పేరు: కాకినాడ	
028005009048	[illegible]
శాఖపేరు: రాజమండ్రి-దానవాయిపేట	
118505004309	మహ్మద్ అన్వర్ ఇమామ్
118505004365	మహ్మద్ అన్వర్ ఇమామ్
శాఖపేరు: రాజంపేట	
067605011009	[illegible]
067605010613	[illegible]
067605008614	[illegible]
శాఖపేరు: రామచంద్రపేట	
406505001194	[illegible]
406505000581	[illegible]
శాఖ పేరు: కావలి	
069305012997	[illegible]
069305012391	[illegible]
శాఖ పేరు: కోవూరు	
377905001888	[illegible]
శాఖ పేరు: విజయవాడ-గుణదల	
424605000641	[illegible]
శాఖ పేరు: విజయవాడ-భారతీనగర్	
665205602266	కొత్తపల్లి వెంకట శివరామకృష్ణ
078105005172	[illegible]
శాఖపేరు: తాండూర్	
379805006517	[illegible]
శాఖపేరు: ఉత్తనూర్	
222405000953	గొల్ల లక్ష్మీదేవి

తేది: 10.08.2024

ప్రదేశం: అనంతపురము, శ్రీసత్యసాయి, తిరుపతి, తూర్పుగోదావరి, కాకినాడ, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, వైఎస్ఆర్, అన్నమయ్య, గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు, నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, ఏలూరు, పార్వతీపురం మన్యం, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్, చిత్తూర్, అనంతపూర్, అదిలాబాద్, హిందూపూర్, విజయవాడ, హుజూర్‌నగర్, కడప, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, శ్రీకాకుళం, కోరుట్ల, తుని, తూర్పుగోదావరి, కొత్తగూడెం, విజయనగరం, తాండూరు (రంగారెడ్డి జిల్లా).

సం/-

అధీకృత అధికారి,

ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

అవినీతిరహితంగా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతాం

» సూపరింటెండెంట్ శివానంద

మహారాణిపేట, ఆగస్టు 9: కేజీహెచ్‌లో అవినీతి, లంచాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఆస్పత్రిసూపరింటెండెంట్ డాక్టర్ శివానంద తెలి పారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావే శంలోఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదా యిని పేరొందిన కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్యులు, రోగుల మధ్య అనుబంధంపెంపొందేందుకుకృషిచేస్తున్నట్టుచెప్పా రు.

ఫిర్యాదులకు ఫోన్ నెంబర్లు ఇవీ..

రోగులు ఆస్పత్రిలో పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై కలెక్టరేట్‌లో కమాం డ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఫోన్: 0891-2590100, 0891-2589102 నంబర్లకు సమాచారమిస్తే, అందుకు బాధ్యులపై వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీహెచ్‌లో జనన, మరణ ధ్రువపత్రాలు జారీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. మృతుల విషయంలో కుటుంబ సభ్యులు చేసే క్లయిమ్‌లలో స్పష్టత ఉండటంలేదని, ఆధార్, తదితర ధ్రువీకరణ పత్రాల్లో వివరాలు స మగ్రంగా లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కేజీహెచ్‌లో మహా ప్ర స్థానం వాహనాల వివరాలు అందరికీ తెలిసే విధంగా ఏర్పా ట్లు చేస్తున్నామన్నారు. క్యాజువాలిటీ వార్డు నిర్వహణలో మరి న్ని సంస్కరణలు తీసుకురానున్నట్టు చెప్పారు. ఆసు పత్రిలో వాహనాల రాకపోకలపై కఠిన నిబంధనలు అమలు చేస్తామని చెప్పారు. పరిసరాల్లో పారిశుధ్యం మెరుగు పరుస్తామని తెలిపారు. రోగులకు మరింత మెరుగైన సేవలకు కృషి చేయనున్నట్టు వివరించారు. పోస్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్ఎంవో దవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.


సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, ఆర్ఎంవో

విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసంపై చర్యలు : సీపీ

మహారాణిపేట, ఆగస్టు 9: విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించే నకిలీ అనధికార ఏజెంట్లపై చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రాత బాగ్చీ హెచ్చరించారు నగరంలో భర్త, పిల్లలతో నివాసముంటున్న ఓ మహిళ జీవనోపాధి నిమిత్తం పశ్చిమ ఆసియాలోని ఒక దేశానికి వెళ్లారు. అక్కడ అధిక పనులతో తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో ఏజెంట్‌కు ఫోన్ చే యగా ఆయన స్పందించలేదు. దిక్కుతోచని స్థితిలో నగర పోలీసు కమిషనర్‌కు ఆమె సమాచారమించారు. స్పందించిన సీపీ.. సంబంధి అధికారులతో మాట్లాడి అక్కడ వారు ఇచ్చిన వైట్ పాస్ పోర్టుతో ఇండియాకు ఆమెను తీసుకువచ్చారు. తనను క్షేమంగా తన కుటుంబసభ్యుల వద్దకు చేర్చిన కమిషనర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భం గా సీపీ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిప్రజలను మోసగిస్తున్న ఏజెంట్లు గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్టు చెప్పారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి


విద్యార్థికి బహుమతి అందచేస్తున్న అతిథులు

సీతంపేట, ఆగస్టు 9: పర్యావరణాన్ని కాపాడుకోవాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని బీవీకే కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రత్నం మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. మనకు 40 శాతం నుంచి 80 శాతం ఆక్సిజన్ ఇస్తున్న సముద్రాలను కాపాడుకోవాలన్నారు. కళాశాల సంస్థ కార్యదర్శి రామ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణహితంగా జీవించాలన్నారు. ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే సమస్త జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. పోటీలో విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్న శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలి: ఎస్ఐ

సీతంపేట, ఆగస్టు 9: విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ క్రైం ఎస్ఐ భాస్కరరావు పిలుపునిచ్చారు. సీతంపేట మధురానగర్‌లోని పొలాక్స్ స్కూల్‌లో ఇండిపెండెంట్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను, మెడల్స్‌ను ఎస్ఐ అందచేశారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

5న విశాఖలో రెవెన్యూ మంత్రి జెండా ఆవిష్కరణ

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జాతీయ పతాకం ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఆగస్టు 15న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జాతీయ పతాకం ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇంకా జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం జరగలేదు. ఈ నేపథ్యంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జెండా ఆవిష్కరించనున్నారు. అయితే స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనున్నందున జిల్లాలో కోడ్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి ప్రసంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్తావన లేకుండా సాగనున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై శకటాల ప్రదర్శన, ఆస్తుల పంపిణీ, పలు విభాగాల స్టాళ్ల ఏర్పాటు కూడా ఉండవు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంసాపత్రాలు అందజేత ఉంటుంది.

భవిత కేంద్రంలో ఫిర్యాదు బాక్స్‌లు ఉండాలి

» జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి వెంకటశేషమ్మ


మాట్లాడుతున్న వెంకట శేషమ్మ

అక్కయ్యపాలెం, ఆగస్టు 9: భవిత కేంద్రం ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేసి, సమస్యలుంటే పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట శేషమ్మ సూచించారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్‌కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రాన్ని ఆమె సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, మౌలిక వసతులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడు తూ భవిత కేంద్రం విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేసి, ఫిర్యాదుల బాక్సు పెట్టాలన్నారు. ఈ బాక్స్ 15 రోజులకొకసారి ఎంఈవో తెరిచి సమస్యలుంటే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ కోఆర్డినేటర్ గీత, మండల విద్యాశాఖాధికారులు రామారావు, బాలామణి, ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మీనరస, భవిత కేంద్రం ఉపాధ్యాయులు జగదాంబ, శారద, ఈఆర్టీలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు


అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, ఆగస్టు 9: టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను విశాఖ సిటీవైడ్ సూపర్‌స్టార్ కృష్ణ అండ్ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సరస్వతి పార్కు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు. పేదలకు అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది చిన్నారులకు ప్రాణదానం చేసిన మహేష్‌బాబు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రమణ, సోంబాబు, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అల్లిపురం: స్థానిక 32 వార్డు నేరెళ్లకోనేరు వద్ద మహేష్ బాబు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొని ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కేకు కట్ చేసి అభిమానులకు పంచారు.


కేక్ కట్ చేస్తున్న అభిమానులు

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం మెట్టు ఆటో స్టాండ్ వద్ద కంచరపాలెం ఏరియా కృష్ణ &మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలు,పాదచారులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తోట నగేష్, కార్యదర్శి రవి, బుల్లిబాబు, గణేష్, శ్రీను, కిరణ్, వినోద్ పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరికి ఘనంగా శ్రావణం పూజలు

» ముత్యాల చీరలో అమ్మవారి అలంకరణ

మహారాణిపేట, ఆగస్టు 9: వన్‌టౌన్ కురుపాం మార్కెట్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అమ్మ వారు ముత్యాల చీర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల విరాట్‌కు పాలు, పెరుగు,తేనె, గంధం, పసుపు, కుంకుమ, పండ్ల రసాల తదితర 108 రకాల ద్రవ్యాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ముత్యాల చీరతో అలం కరణలో భక్తులకు దర్శనం కల్పించారు. సుమారు 200 మంది మహిళలు కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అరిసెట్టి దిన కర్, పెనుగొండ కామరాజు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.


అలంకరణలో కన్యకాపరమేశ్వరి


వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

మహారాణిపేట, ఆగస్టు 9: ఆయుర్వేదం వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు పి. కృష్ణన్ తెలిపారు, శుక్రవారం జిల్లా పరిషత్ సమీపంలోని సమావేశమం దిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ వైరల్ జ్వరాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయుర్వేదం చికిత్స ద్వారా రోగనిరోధక శక్తి పెంపొం దుతుందన్నారు. కోవిడ్ -19 యాడ్ ఆన్ థెరపీ చికిత్సను ఆయూష్ మంత్రిత్వ శాఖ ఆమోదించిదని తెలి పారు. ఆయుర్వేదంతో ఎటువంటి దుష్ప్రబావాలు ఉం డవని తెలిపారు. ఈ సందర్భంగా పలు వ్యాధులపై పనిచేసే మందులు శాస్త్రీయ నామాలను వివరించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కాన్వాస్ ప్రారంభం

మహారాణిపేట, ఆగస్టు 9: జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా విశిష్టతను తెలిపే ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంబంధిత సైన్ బోర్డుపై తొలి సం తకం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్, డీఆర్‌వో మోహా న్‌కుమార్, టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫణి, జ్ఞాన వేణ తదితరులు సంతకాలు చేశారు . హర్ ఘర్ తిరంగా విశిష్టతను తెలుపుతూ ఇందులో ప్రజలను భాగస్వాములును చేయాలని పిలుపునిచ్చారు అనంతరం అధికారులు జాతీయ పతాకంతో సెల్ఫీలు తీసుకున్నారు.


జాతీయ జెండాతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఉపేంద్ర

జ్ఞానాపురం, ఆగస్టు 9: జ్ఞానాపురం సెయింట్‌జోసెఫ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర పాల్గొని డ్రగ్స్ మత్తు పదార్థాల వాకడం వల్లే కలిగే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. అనేక మంది యువత మత్తుకు బానిసై భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేరు. డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సబ్‌ఇన్స్‌పెక్టర్ జి.దాసు, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంక పాల్గొన్నారు.

పాఠశాలలో అనధికార కార్యకలాపాలపై ఫిర్యాదు

సీతంపేట, ఆగస్టు 9: రైల్వే న్యూకాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల, కేఎన్ఎం బాలికల హైస్కూల్ మైదానంలో అనధికారంగా కొంత మంది వాకర్స్ క్లబ్ పేరుతో పలు కార్యకలాపాల పేరిట వ్యాపారం సాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలివి.. పాఠశాల మైదానంలో అనధికారంగా కొందరు షెడ్లు నిర్మించి జీవీఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. దీని వల్ల విద్యార్థులు ఆడుకునే వీలుండడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ నిర్వాహకులు రాత్రులు కూడా కార్యకమాలు చేపట్టడంతో పాఠశాలలోని సామగ్రికి భద్రత లేకుండా పోయిందన్నారు. దీనిపై ప్రశ్నించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కె.చరణ్‌కుమార్, ఉగిన్న హరినాథ్, కన్నం వెంకట సత్యగురు, గోవింద్ విద్యార్థుల ఎదుట దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడినట్టు చెప్పారు. తమకు వారి నుంచి రక్షణ కల్పించడంతో పాటు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులను హెచ్ఎం కోరారు.విచారణ చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మద్రిపాలెం, ఆగస్టు 9: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని జోన్-5 జెడ్సీ ఆర్జీవీ కృష్ణ అన్నారు. శుక్రవారం 53వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్ర మంలో భాగంగా పలు కాలనీలో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు, చెత్తాచెదారాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాన్నారు. ఇంటికి వచ్చే పారి శుధ్య కార్మికులకు తడిపొడి చెత్తలను వేర్వేరుగా అందజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహాయ వైద్యాధికారి సునీల్‌కుమార్, ఎస్.ఎస్.జనార్దన్, మలేరియా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మలేరి యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జెడ్సీ ఆర్జీవీ కృష్ణ

'టౌన్ ప్లానింగ్ అధికారిపై ఏసీబీకి ఫిర్యాదు'

జగదాంబ కూడలి, ఆగస్టు 9: జీవీఎంసీ జోన్ 4 టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్ ప్రసాద్‌నూ ఏసీబీ ఫిర్యాదు చేయనున్నట్టు 39వ వార్డు కార్పొరేటర్ సాదిక్ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. వినయ్ ప్రసాద్ అవినీతికి అడ్డూ అదుపులేకుండా పోయిందని ఆరోపించారు. వైసీపీ నేతల అండదండలతో పలు అవినీతి చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇళ్ల నిర్మాణాల్లోఅక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జోన్ 3 పరిధిలో అపార్టుమెంట్స్‌కు టౌన్ ప్లానింగ్ అధికారిగా అనేక దందాలకు పాల్పడారన్నారు. రోడ్డువిస్తరణలోనూ ఇదే ధోరణి అవలంభించారన్నారు.

పెళ్లి ఊరేగింపులో గొడవ....

సీతంపేట, ఆగస్టు 9: సీతంపేటలో పెళ్లి ఊరేగింపులో యువకుల మధ్య గొడవ జరిగింది. ఊరేగింపులో డీజే సమయంలో తోపులాట చోటుచేసుకుని ఒక్కరినొకరు కొట్టుకున్నారు. సమాచారం మేరకు సీ ఐ ఎస్.రమేష్, ఎస్ఐ ధర్మేంద్ర వెళ్లి తగదాలేకుండా చర్యలు చేపట్టారు.

12 నుంచి సీబీఎస్ఈ పరీక్షలు

కంచరపాలెం, ఆగస్టు 9 :నగరం పరిధి ఆర్పీపేట, మాధవధార ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ప్రవేశ పెట్టిన సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులకు ఈనెల 12వ తేదీ నుంచి బేస్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తొలిసారిగా పదోతరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఈ పరీక్షలు జరగనుండడంతో గోపాల పట్టణం మండల విద్యాశాఖాధికారి అంబడి సోమేశ్వరరావు శుక్రవారం ఆర్పీపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాల నుంచి ఈ ఏడాది పదోతరగతి చదువుచున్న 168 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఎంఈవో ఈ విద్యార్థులతో శు క్రవారం ముఖాముఖి నిర్వహించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా ట్యాబ్‌లు ద్వారా పరీక్షలు రాయాల్సి ఉంటుందని సూచనలు చేశారు. ఆర్పీపేట, మాధవధార, గోపాలపట్టణం (బాలురు), ఏపీ రెసిడెన్సియన్ స్కూల్ (మేఘాద్రిగెడ్డ తదితర నాలుగు పాఠశాలల్లో ఈనెల 12 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆర్. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

చంద్రబాబు గెలుపుతో మొక్కు తీర్చుకున్న విభిన్న ప్రతిభావంతుడు

సీతంపేట, ఆగస్టు 9: ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిచి, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో విశాఖ పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల కమిటీ అధ్యక్షుడు ఇసరపు వాసు తిరుపతి వెంకన్నకు మొక్కుకున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు అధికారంలోకి రావాలని ఆయన మొక్కుకున్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం కుటుంబంతో తిరుపతికి వెళ్లి మెట్ల మార్గన కాలినడకన మొక్కు తీర్చుకున్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, మంత్రుల పోస్టర్‌ని ప్రదర్శించారు.


తిరుపతి కొండపై కాలినడకన వెళ్తున్న టీడీపీ నాయకుడు వాసు

డీఎఫ్ఓ అనంత శేఖర్ బదిలీ

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శేఖర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ విభాగం జాయింట్ సెక్రటరీగా బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

డాబాగార్డెన్స్, ఆగస్టు 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింధూర ఎడ్యుకేషన్ అకాడమీ ప్రొఫెసర్ డీకే రెడ్డి తెలిపారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుని వారి ఉన్నత విద్యాభ్యాసంనకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో జనసేన నాయకులు రాజగౌడ్‌యాత,ఉమామహేశ్వరరావు, డబ్బేరుకుమారస్వామి, సూరిబాబు ఉన్నారు.

సమస్యలు పార్క్

... 5వ పేజీ తరువాయి

అంటే కుదరదని అధికారులు తేల్చి చెప్పారు.

తరచూ విద్యుత్ సమస్యలు

రుషికొండ ఐటీ పార్కులో తరచూ విద్యుత్ సమస్యలు వస్తున్నాయని, దీనివల్ల డేటా బ్యాకప్ పోతున్నదని, జనరేటర్‌కు మారడానికి ఏర్పాటు చేసుకున్న ఆటో స్విచ్‌లు పాడైపోతున్నాయని, అవి స్థానికంగా అందుబాటులో ఉండడం లేదని, రిపేర్ చేయించుకోవడానికి వ్యయంతో పాటు వారం రోజుల సమయం పడుతున్నదని కంపెనీల ప్రతినిధులు ఆరోపించారు. ఈ సమావేశానికి హాజరైన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ మాట్లాడుతూ సమీపంలో సబ్ స్టేషన్ లేకపోవడం వల్ల ఎక్కడ ఏ సమస్య వచ్చినా కొద్దిసేపు విద్యుత్ సరఫరా ఆపాల్సి వస్తోందని, అయితే ఇలా ఎక్కువసార్లు, ఎక్కువ సమయం ఆపకుండా తక్కువ సమయంలోనే తిరిగి సరఫరా వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఐటీ పార్కుకు సమీపాన ఒక సబ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.

ఆకలేస్తే కారు షెడ్‌కు వెళ్లాల్సిందే

ఐటీ పార్కుకు రోజూ నాలుగు వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. హిల్-2, హిల్-3 జంక్షన్ల సమీపానున్న హోటల్ తప్పితే అక్కడ ఇంకే రెస్టారెంట్లు లేవు. ఆ హోటల్‌లో కాసింత ధరలు అధికం. ఇది పగలు మాత్రమే ఉంటుంది. సాయంత్రం ఆరు గంటలు దాటిన తరువాత ఎవరికైనా ఆకలేస్తే తినడానికి ఏమీ దొరకదు. మళ్లీ నాలుగు కిలోమీటర్ల దూరానున్న కారుషెడ్ జంక్షన్‌కు వెళ్లాల్సిందే. లేదంటే ఇటువైపు సాయిప్రియ రిసార్ట్ జంక్షన్‌కు రావలసిందే. కనీసం ఏదో ఒక ప్రైవేటు సంస్థతో క్యాంటీన్ తరహాలో రెస్టారెంట్ ఏర్పాటుచేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

పనిచేయని సీసీ టీవీ కెమెరాలు

పోలీసులు ప్రతి ప్రాంతంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. రాత్రిపూట కూడా విధులు నిర్వహిస్తున్న ఈ ప్రాంతంలో సీసీ టీవీ కెమెరాలు పనిచేయడం లేదు. చాలా ప్రాంతాల్లో కెమెరాలు కూడా లేవు. అదేవిధంగా ప్రధాన మార్గంలోనే రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదు. ఈ సమస్యలను ఉన్నత స్థాయి సమావేశంలో కంపెనీల ప్రతినిధులు ప్రస్తావిస్తే...వీటిని ఐలా ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు. కంపెనీలన్నీ కార్పొరేషన్‌కు కాకుండా ఐలాకు పన్నులు చెల్లిస్తున్నందున, అక్కడ అవసరమైన నిధులు ఉన్నాయని, ఐలాకు ఎన్నిక నిర్వహించుకొని, ఆ కార్యవర్గంతో పనులు చేయించుకోవాలని సూచించారు. ఐటీ శాఖ మంత్రి విశాఖపట్నం పర్యటనకు వచ్చేలోపు పార్కులో సమస్యలు పరిష్కరించాలని, మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల కోసం ఐలా ద్వారానే మినీ బస్సు ఒకటి కారుషెడ్ నుంచి నడుపుకొనే ప్రయత్నం చేయాలన్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే రెండు బస్సులు

ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అది ముగియగానే నగరం నుంచి రెండు బస్సులను బీచ్ రోడ్డు మీదుగా ఐటీ పార్కుకు నడుపుతామని ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. కారుషెడ్ నుంచి నడిపితే సరైన ఆక్యుపెన్సీ ఉండడం లేదన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై కూటమి కసరత్తు

... 5వ పేజీ తరువాయి

జిల్లాల అధ్యక్షులు గండి బాబ్జీ, బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగజగదీశ్వరరావు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఇదిలావుండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నుంచి పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పీలా గోవింద సత్యనారాయణ, మాడుగుల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, బత్తుల తాతయ్యబాబు సిద్ధంగా ఉన్నారు. ఇంకా బైరా దిలీప్ చక్రవర్తి పేరు కూడా పరిశీలనలో ఉంది.

కాలుష్యంపై కన్నెర్ర

... 5వ పేజీ తరువాయి

మూడు గోదాములు నిర్మించింది. నాలుగో గోదాము నిర్మాణ దశలో ఉంది. అయితే బొగ్గు నిల్వ కోసం నిర్మించిన మూడు గోదాములను పూర్తిగా వినియోగించడం లేదని పీసీబీ గుర్తించింది. గోదాముల్లోనే బొగ్గు నిల్వ చేయాలని, ఆరుబయట ఉండే నిల్వలపై పటిష్టంగా టార్పాలిన్లు కప్పాలని ఆదేశించింది. పోర్టు నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరిశ్రమలకు బొగ్గును రైలు వ్యాగన్ల ద్వారా కాకుండా రోడ్డు మార్గాన రవాణా చేస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు పాటించడం లేదని తప్పుబట్టింది. పోర్టు పరిసరాల్లో ఈ ఏడాది ఏప్రిల్‌లో పీఎం 10 (సూక్ష్మ ధూళి కణాలు)...అయితే 163 (సగటు 100 ఉండాలి), పీఎం-2.5 (సూక్ష్మ ధూళి కణాలు)...71 (సగటున 60 నమోదుకావాలి)గా నమోదైన విషయాన్ని గుర్తించింది. ప్రతిరోజు పోర్టు పరిసరాల్లో స్ప్రింకర్లతో నీటిని స్ప్రే చేయాలని, బొగ్గు రవాణా సమయంలో ధూళి వెలువడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

ఇంకా విశాఖ ఉక్కు కర్మాగారంలో ఇటీవల యాష్‌ప్యాండ్ లీకైన నేపథ్యంలో కాలుష్యం తీవ్రతపై పీసీబీ విచారణ చేపట్టింది. యాష్‌ప్యాండ్ నుంచి లీకులు అరికట్టినా భవిష్యత్తులో అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించింది. అచ్యుతాపురం సెజ్‌లోని వసంత్ కెమికల్స్‌లో గత నెలలో జరిగిన ప్రమాదంపై పీసీబీ విచారణ చేపట్టింది. అచ్యుతాపురం సెజ్ నుంచి వ్యర్థాలు బయటకు వస్తున్నట్టు ఆరోపణ వస్తున్నందున ప్రధాన ద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, చెక్‌పోస్టు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. గత నెలలో పెదగంట్యాడ మండలం గంగవరం సమీపంలో సముద్రానికి వెళ్లే కాలువలో ద్రవ వ్యర్థాలు పారబోసేందుకు యత్నించగా పీసీబీ అధికారులు పట్టుకున్నారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు, దాని మూలాల కోసం రాంకీ ఫార్మాసిటీలో కెమికల్స్ ఉత్పత్తి చేసే కంపెనీలపై దృష్టిపెట్టాలని నిర్ణయించారు. అలాగే పరవాడ మండలం పెదముషిడివాడలో ద్రవ వ్యర్థాలు పారబోసిన వ్యవహారంపై పోలీసుల నుంచి విచారణ నివేదిక తీసుకుని దాని ప్రకారం చర్యలు తీసుకోవాలని పీసీబీ నిర్ణయించింది.

రైల్వే స్టేషన్లలో డిజిటల్ పేమెంట్లు

... 5వ పేజీ తరువాయి

చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కొనుగోలుకు ఇబ్బంది లేకుండా 'యుటీఎస్' యాప్ ద్వారా తీసుకోవచ్చునన్నారు.

పార్కింగ్, ఫుడ్ కౌంటర్లలోను

ఈ డిజిటల్ పేమెంట్లు కేవలం టికెట్ కోసమే కాకుండా స్టేషన్ ఆవరణలో ఎటువంటి చెల్లింపులకైనా ఉపయోగించుకోవచ్చు. వాహనాలు పార్కింగ్ చేసుకునే చోట, ఆహార పదార్థాలు కొనే ఫుడ్ స్టాల్స్ వద్ద కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని సందీప్ తెలిపారు.



CLASSIFIEDS

FLATS FOR SALE

★ Ready to Occupy 2BHK 1030 Sft East & West Facing Flats for Sale & Pollutions Free Zone in Highway Facing Layout at TAGARAPUVALASA, Cont : 9866746418.
AJG_2136

PLOT FOR SALE

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 7731076666
AJB_55

For Advertisement Contact :
9963231176
9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి



కేంద్ర మంత్రి చంద్రశేఖర్‌తో కరణంరెడ్డి

గాజువాక, ఆగస్టు 9: యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కోరారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం మంత్రిని కలిశారు. గాజువాకలో టెలీ కమ్యూనికేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, గ్రామీణాభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో ములకలపల్లి ప్రకాశ్, వెంకటరావు, రమణ ఉన్నారు.

'అందరికీ రిజర్వేషన్ ఫలాలు అందాలి'

పెదగంట్యాడ, ఆగస్టు 9: అట్టడుగు వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పెదపూడి దుర్గారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం శుభ పరిణామమన్నారు. ఎస్సీల్లో అనేక మంది అట్టడుగున ఉన్నారని, వారికి రిజర్వేషన్ ఫలాలు అందితే బాగు పడతారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ 30 ఏళ్ల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ఈ నెల 13న హైదరాబాద్ రానున్న మంద కృష్ణమాదిగకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

వీధి కుక్కల పట్టివేతకు డ్రైవ్

అగనంపూడి, ఆగస్టు 9: అగనంపూడి, సాయినగర్‌కాలనీ పరిసర ప్రాంత కాలనీల్లోని శుక్రవారం వీధి కుక్కల పట్టివేత కార్యక్రమం చేపట్టారు. ఇటీవల గ్రామాల్లో వీధి కుక్కల సంచారం అధికమయింది. చిన్నారులు, వృద్ధులపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. నివాసితులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గాజువాక టీడీపీ నేత కత్తి తిలక్ ప్రదీప్‌చంద్ర సమస్యను జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో కుక్కల నిర్మూలనకు చర్యలు చేపట్టారు.

వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

కూర్మన్నపాలెం, ఆగస్టు 9: జీవీఎంసీ 86వ వార్డు రామకృష్ణా హైస్కూల్లో శుక్రవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం, సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు జీవీఎంసీ అధికారులు, శానిటరీ సిబ్బంది అవగాహన కల్పించారు .విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ లలిత కుమారి, కరస్పాండెంట్ వాసుదేవరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న వెంకటరమణ

అగనంపూడి, ఆగస్టు 9: జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి జనసేన నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం వీవీఆర్ జనసేన చాంపియన్స్ లీగ్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గాజువాక నియోజకవర్గ జనసేన నేత విందుల వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఆదివారం వరకు పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డు జనసేన అధ్యక్షుడు మేడిశెట్టి విజయ్, తలారి సన్యాసిరావు, అట్టా శ్రీనివాసరావు, అమరపిన్ని వరహాలు, విందుల నాయుడు, శీరం ప్రసాద్, విందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **కమిటీ కుర్రోళ్ళు :** శరత్, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), మోహిని (గాజువాక),
- **తుఫాన్ :** జగదాంబ, కిన్నెర, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-1 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ).
- **భవనమ్ :** మెలోడి, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మి (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి),
- **సింబా :** జగదాంబ, కామేశ్వరి, మోహిని (గాజువాక)
- **సూపర్‌డీలక్స్ :** జగదాంబ, మోహిని (గాజువాక)
- **సంఘర్షణ :** క్రాంతి
- **బడ్డీ :** సౌజన్య (గోపాలపట్నం), గణేష్ (తగరపువలస)
- **శివం భజే :** లక్ష్మీకాంత్ (గాజువాక)
- **రాయన్ :** శారద, సంగం, శ్రీకన్య-2 (గాజువాక)
- **కల్కి :** శ్రీరామ, కన్య (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 36, టమాటా 28, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 18, పచ్చిమిర్చి 48, కాకరకాయలు 42, బీరకాయలు 30, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 26, క్యారెట్ 30, దొండకాయలు 36, బంగాళదుంపలు 36, అరటికాయ 7, మునక్కాడలు (కిలో) 46, అల్లం 140, బరబాటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 82, గోరుచిక్కుడు 34, దోసకాయలు 20, వెల్లుల్లి 190, కొబ్బరికాయ 23, బీన్స్ 64, పొటల్స్ 30, కీరదోస 30, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 44, కంద 64, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	430
విజయనగరం	434
శ్రీకాకుళం	434

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	78
ఫారం ధర	--	98
విత్ స్కిన్	--	166
స్కిన్‌లెస్	--	176

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



సంతోషిమాత ఆలయంలో మహిళల సామూహిక కుంకుమ పూజలు



తిరుమల బాలాజీ క్షేత్రంలో శ్రావణ పూజలు చేస్తున్న మహిళలు

ఆలయాల్లో ఘనంగా శ్రావణ పూజలు

శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి ఉదయం నుంచీ భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించారు.

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

కూర్మన్నపాలెం, ఆగస్టు 9: జీవీఎంసీ 86వ వార్డు మాతృశ్రీనగర్‌లో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ ధర్మకర్త దామా సుబ్బారావు, దమయంతి, భక్తుల విరాళం రూ.10 లక్షలతో కాశీ అన్నపూర్ణాదేవికి వెండి కవచాన్ని బహూకరించారు. అర్చకులు వ్యాగ్రేశ్వరరావుశర్మ పర్యవేక్షణలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. డ్రైవర్స్ కాలనీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు. గ్రీన్‌సిటీ శ్రీమహాలక్ష్మి ఆలయంలో తొలి అష్టోత్తర శతనామ పూజలు చేశారు. కణితి గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి. సూరిశెట్టి పెంటారావు, శేషు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తిరుమల బాలాజీ క్షేత్రంలో...

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రం, బెల్ హెచ్‌పీవీ ప్రసన్నగిరిపై గల వెంకటేశ్వర దేవస్థానంలో మహాలక్ష్మీ పూజలు నిర్వహించారు. బాలాజీ దివ్యక్షేత్రంలో ప్రత్యేక వేదికపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. బీహెచ్‌పీవీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు జరిగాయి.



అగనంపూడి, పెందుర్తిలో అమ్మవార్లకు అలంకరణ

నాగేంద్ర కాలనీలో...

గోపాలపట్నం: స్థానిక కొత్తపాలెం నాగేంద్రకాలనీలోని సంతోషిమాత ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త మళ్ల అప్పలకొండమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం అమ్మవారి కలశాలతో పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

స్టీల్‌ప్లాంట్ త్రిశక్తి ఆలయంలో

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ త్రిశక్తి ఆలయంలో శ్రావణమాస తొలి శుక్రవారం పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారులను విశేషంగా అలంకరించి సామూహిక కుంకుమ పూజలు, చేశారు. సాయంత్రం హోమం నిర్వహించారు. మహిళలు పాల్గొన్నారు.

దుర్గమాంబ ఆలయంలో...

అగనంపూడి: స్థానిక దుర్గమాంబ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అమ్మవారిని నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. భక్తులు పసుపు, కుంకుమలు, చీరలు సమర్పించి పూజలు చేశారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు లలితా, విష్ణుసహస్ర నామ పారాయణం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిత్రా గణేశ్, చిత్రా రామారావు, తదితరులు పాల్గొన్నారు.


అలివేలు మంగాదేవి ఆలయంలో

పెందుర్తి: చినముషిడివాడ సప్తగిరినగర్ అలివేలు మంగాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా జరిగాయి. మూలవిరాట్టును పసుపుతో అలంకరించారు. పంచామృతాభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఎస్ఆర్‌పురం కనకదుర్గ ఆలయంలో ధర్మకర్త కాయితీ ఎర్రిబాయి ఆధ్వర్యంలో అమ్మవారిని ధనలక్ష్మీ రూపిణిగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

వేపగుంట పరిధిలో..

వేపగుంట: జీవీఎంసీ 94వ వార్డు పరిధి నాయుడుతోట కృష్ణానగర్ గుడివీధిలో కొలువైన దుర్గామల్లేశ్వరాలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. ఆలయం లో చండీహోమం నిర్వహించారు. అప్పలనర్సయ్య కా లనీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. నాయుడు తోట కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులుఏర్పాట్లు చేశారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: జీవీఎంసీ 90వ వార్డు విమాన్‌నగర్‌లో కొలువైన కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శ్రావణ పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం అభిషేకాలు, సాయంత్రం సాముహిక కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



వెండి కవచంతో అన్నపూర్ణాదేవి, కనకదుర్గమ్మ

'ఆశీలు వసూలు నిర్ణయం విరమించుకోవాలి'



మల్కాపురంలో కొన సాగుతున్న మార్కెట్

మల్కాపురం, ఆగస్టు 9: మల్కాపురం గ్రామ కంఠంలో చిరువ్యాపారం చేస్తున్న వారి నుంచి ఆశీలు వసూలు చేసేందుకు జీవీఎంసీ చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని మల్కాపురం గ్రామ సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం అధికారులు వ్యాపారులతో చర్చించేందుకు వస్తున్నారని తెలుసుకుని మార్కెట్ ప్రాంతానికి చేరుకున్నారు. ఎవరూ రాకపోవడంతో ఆశీలు కట్టవద్దని వ్యాపారులకు సూచించారు. ప్రస్తుత మార్కెట్ మరిడిమాంబ ఆలయం సమీపంలో ఉండేదని, ఇప్పుడు ఆ స్థలంలో జీవీఎంసీ కల్యాణ మండపం నిర్మించడంతో విలువైన స్థం పోయిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే ప్రస్తుత మార్కెట్‌లో ఆశీలు వసూలు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. గ్రామంలో ఉన్న ఆస్తులను కాపాడుకోవడమే అందని ధ్యేయమని గ్రామ గౌరవాధ్యక్షుడు భోగవిల్లి నాగభూషణం, అధ్యక్షుడు సత్యాల మహేష్, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు వివరించారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పెందుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెందుర్తి, ఆగస్టు 9: స్థానిక గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చినముషిడివాడ చాణక్యనగర్‌లో గల ఫంక్షన్‌ హాల్‌లో జరిగిన సంఘ సమావేశంలో అధ్యక్షుడు లకే చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి సతక చిట్టయ్య ఆదివాసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు, చట్టాల సంరక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం, వికాసం కోసం కృషి చేయాలన్నారు. పెందుర్తిలో గిరిజన భవన్ నిర్మాణానికి స్థల సేకరణ, నిధుల మంజూరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవాలని, దీనికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరుతూ సంఘం తీర్మానం చేసింది. అంతకు ముందు సంఘం ఆధ్వర్యంలో పెందుర్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. గిరిజన సంప్రదాయ వంటల పోటీలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆదివాసీ ప్రతినిధి మోరి సింహాచలం, అంబడి రాజయ్య, బాకురు కరుణాకర్,పొత్తూరు మల్లేశ్, డి.దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై గోతులకు మోక్షం

- సిమెంట్ కాంక్రీట్‌తో పూడ్చివేసిన గ్రామ అసోసియేషన్ సభ్యులు

ఆటోనగర్, ఆగస్టు 9: జీవీఎంసీ 70వ వార్డు ఎల్‌వీనగర్ ప్రధాన రహదారులు దుర్భర స్థితిలోకి మారి, గోతులు, రాళ్లు తేలడంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ నేపథ్యంలో 'ఎల్‌వీనగర్‌లో సమస్యల తిష్ట' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి గ్రామ అసోసియేషన్ సభ్యులు స్పందించారు. సొంత నిధులతో కాంక్రీటును తీసుకువచ్చి గుంతలను పూడ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కేవీ సూరిబాబు, ఎన్.జోజి, దుంపా సత్తిరాజు, ఐటీసీ చిరంజీవి, బల్ల నరసింగరావు, సుధాకర్, నాయుడు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కాలనీలో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. కల్యాణ మండపాలు, పాఠశాలలతో నిత్యం రద్దీగా ఉంటోంది. అధికారులు పూర్తిస్థాయిలో రహదారులు అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



ఎల్‌వీనగర్‌లో మరమ్మతులకు ముందు



మరమ్మతుల తరువాత...


హెచ్‌పీసీఎల్ వద్ద కార్మికుల నిరసన



నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న సిటూ రాష్ట్ర కార్యదర్శి జగ్గునాయుడు

మల్కాపురం, ఆగస్టు 9: దేశం నుంచి బ్రిటిష్ పాలకులను వెళ్లగొట్టేందుకే క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పేర్కొన్నారు. హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద శుక్రవారం క్విట్ ఇండియా నిరసన కార్యక్రమం జరిగింది. బీజేపీలోని నేతలెవరూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన లేదని, వారు బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించేవారని విమర్శించారు. ఈ కార్యక్రమానికి సిటూ మల్కాపురం జోన్ అధ్యక్షుడు కె.పెంటారావు, కార్యదర్శి లక్ష్మణమూర్తి, హెచ్‌పీసీఎల్ కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ నేతలు నరేష్, రాజేష్, రామకృష్ణ, ప్రశాంత్, రాజు, హరి, రాము మహేంద్ర తదితరులు హాజరయ్యారు. లేబర్ గేటు వద్ద ఏ ఐటీయుసీ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో నిరసన చేపట్టారు. అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులతో పాటు కాంగ్రెసుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ ఎర్రంనాయుడు

కూర్మన్నపాలెం, ఆగస్టు 9: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని దువ్వాడ సీఐ ఎర్రంనాయుడు పేర్కొన్నారు. కూర్మన్నపాలెం, నారాయణ కళాశాలలో విద్యార్థులకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగులు, గేములతో విద్యార్థుల జీవితాలు ఎలా పాడవుతున్నాయో వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. యువశక్తి దేశానికి అవసరమని, నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఉమ్మడి కుటుంబాల విలువలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో ముగిసిన టేబుల్ టెన్నిస్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గోపాలపట్నం, ఆగస్టు 9: ఎన్ఎస్‌టీఎల్‌లో ఈ నెల 7న ప్రారంభమైన డీఆర్‌డీవో సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్ హెచ్.ఎం.జ్యోతి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా సభ్యులు ఆమెను సత్కరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన ఆర్‌సీఐ (హైదరాబాద్) జట్టు సభ్యులకు, రన్నరప్‌గా నిలిచిన ఎన్ఎస్‌టీఎల్ జట్టుకు బహుమతులు ప్రదానం చేశారు. ఎన్ఎస్‌టీఎల్ సైంటిస్ట్-జి రాజేశ్వరిదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్, సైంటిస్ట్-ఈ ఎం.నారాయణరావు, ఎన్ఎస్‌టీఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

డీపీఎస్‌లో ఇన్వెస్ట్ టీచర్ సెర్మనీ

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 9: స్టీల్‌ప్లాంట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఇన్వెస్ట్ టీచర్ సెర్మనీ, వార్షిక అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) సురేష్‌చంద్రపాండే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రిన్సిపాల్ సమీర్‌కుమార్ పాండే పాఠశాల ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ జీఎం (హెచ్‌ఆర్) ఎన్‌వీఎస్.రాజు, ఎల్ఎంసీ సభ్యుడు సీహెచ్.లీలాప్రసాద్, కేవీ, డిపాల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు వంశీకృష్ణ, అన్వేష్ మాథ్యూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఉక్కు పోరాటానికి గిరిజన కళాకారుల సంఘీభావం



రిలే నిరాహార దీక్షల శిబిరంలో పాల్గొన్న ఆదివాసీలు

కూర్మన్నపాలెం, ఆగస్టు 9: స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణను గిరిజన ఆదివాసీ సమాజం వ్యతిరేకిస్తుందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కూర్మన్నపాలెం జంక్షన్‌లో నిరాహార దీక్షా శిబిరానికి అరకు వ్యాలీ నుంచి గిరిజన, ఆదివాసీలు, అగనంపూడి నిర్వాసిత మహిళలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలన్నారు. సెయిల్‌లో విలీనం చేయాలన్నారు. యూజ్ కుటుంబసభ్యుల మహిళలు, అగనంపూడి, దానబోయినపాలెం నవోదయ మహిళా సంఘం, కొండయ్య వలస,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ సంఘం, ఉక్కు నగరం మహిళలు గిరిజన ఆదివాసీలు థింసా నృత్యాలు చేశారు. అనంతరం యూజ్ నేత పరంధామయ్య మాట్లాడుతూ స్టీలుప్లాంటు ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామనే కేంద్ర ప్రభుత్వ ప్రకటన కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారన్నారు. పోరాట కమిటీ నేత వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేవరకు కార్మిక పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. మరో నేత జెర్రిపోతుల ముత్యాలు మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికవర్గం సమష్టిగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో కేఎస్ఎన్‌రావు, శ్రీనివాసనాయుడు, నీరుకొండ రామచంద్రరావు, డేవిడ్, మహాలక్ష్మి నాయుడు, గంగవరం గోపి, ప్రసాద్ పాల్గొన్నారు.

స్కూల్ కమిటీకి కార్పొరేటర్ అభినందన

పెందుర్తి, ఆగస్టు 9: గ్రేటర్ 97వ వార్డు చినముషిడివాడ శాంతినగర్ ఉన్నత పాఠశాల నిర్వహణ కమిటీని కార్పొరేటర్ శేనాపతి వసంత శుక్రవారం అభినందించారు. ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ టేకేటి వరలక్ష్మి, అడప నీలిమ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

భెల్‌ను సందర్శించిన ఈడీ



ఈడీ బనివర్మను సత్కరిస్తున్న దృశ్యం

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 9: భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బని వర్మ శుక్రవారం భెల్ హెచ్‌పీవీపీ కర్మాగారాన్ని సందర్శించారు. మొదటిసారిగా ఆయన వచ్చిన సందర్భంగా ఈడీ ఎన్. జితేందర్ రెడ్డి, అధికారులు, కార్మిక నాయకులు సాదర స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. అనంతరం కార్మిక నాయకులు కర్మాగారంలోని పలు సమస్యలను ఆమెకు వివరించారు. గుర్తింపు కార్మిక నాయకులు ఎస్.సాహు, బొండా బాబూరావు, కొల్లి దేముడు, పీవీఎస్ రాజు, కంచిపాటి ప్రకాష్, గెద్దాడ ప్రసాద్, ప్రొగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు కె.విజయకుమార్, వారాడ ఆనందరావు, సీతం నాయుడు, మురళీశ్వరరావు తదితరులు ఈడీకి వినతిపత్రాలు అందజేశారు.

రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ వద్ద కార్మికుల ఆందోళన



ఆందోళన చేస్తున్న కార్మికులు

ఆటోనగర్, ఆగస్టు 9: వడ్లపూడి రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ వద్ద శుక్రవారం కార్మికులు ఆందోళన చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి తక్కువ కూలీకి పనివారిని తీసుకువచ్చి, స్థానికులకు అన్యాయం చేస్తున్నారని, ప్రశ్నిస్తే విధుల నుంచి తొలగిస్తున్నారని కార్మిక నాయకులు ఆరోపించారు. తక్షణమే తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కాంట్రాక్టర్లు స్థానికుల కు, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ నాయకులు ఎ.లోకేష్, ఎం.రాంబాబు కోరారు. నాలుగు లేబర్ కోడ్లు, రైతు నల్లచట్టాలు రద్దు చేయాలని, జీవో ప్రకారం వేతనాలివ్వాలని కోరారు. రాజేంద్ర ప్రసా ద్, కిరీటం, శ్రీను, గణేష్, వీర్రాజు,వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో క్విట్ డ్రగ్స్ ప్రదర్శన

అక్కిరెడ్డిపాలెం, ఆగస్టు 9: క్విట్ ఇండియా నినాదంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన భారతీయులు నేడు క్విట్ డ్రగ్స్ పేరుతో ఉద్యమించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా డే సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు అక్కిరెడ్డిపాలెం జంక్షన్‌లో డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ మహిళలపై హింస పెరగడానికి కారణమైన మద్యం, గంజాయి వంటి డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కృషిచేయాలని కోరారు.కార్యక్రమంలో కె.సంతోషం, ఎ.కామేశ్వరి, డి.రమణమ్మ, శ్రీలక్ష్మి, జి.మణి, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

13న సింహగిరి గ్రామ దేవతల వార్షిక పండుగ

సింహాచలం, ఆగస్టు 9 : వరాహలక్ష్మీనృసింహస్వామి సోదరీమణులు ఉమామహేశ్వరి పాదాలమ్మ, పుట్ట బంగారమ్మ వార్షిక పండుగ ఈనెల 13న నిర్వహించనున్నట్టు ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 12న రాత్రి తొలేళ్ల ఉత్సవం, 13న అనుపోత్సవం ఉంటుందన్నారు. పండుగల సందర్భంగా 13న మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనాలు లభిస్తాయని చెప్పారు. అలాగే 14న సుప్రభాతసేవ, ప్రభాతారాధన టికెట్ల విక్రయాలను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసంపై చర్యలు : సీపీ

మహారాణిపేట, ఆగస్టు 9: విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసగించే నకిలీ అనధికార ఏజెంట్లపై చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రాత బాగ్చీ హెచ్చరించారు నగరంలో భర్త, పిల్లలతో నివాసముంటున్న ఓ మహిళ జీవనోపాధి నిమిత్తం పశ్చిమ ఆసియాలోని ఒక దేశానికి వెళ్లారు. అక్కడ అధిక పనులతో తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో ఏజెంట్‌కు ఫోన్ చే యగా ఆయన స్పందించలేదు. దిక్కుతోచని స్థితిలో నగర పోలీసు కమిషనర్‌కు ఆమె సమాచారమించారు. స్పందించిన సీపీ. సంబంధి అధికారులతో మాట్లాడి అక్కడ వారు ఇచ్చిన వైట్ పాస్ పోర్టుతో ఇండియాకు ఆమెను తీసుకువచ్చారు. తనను క్షేమంగా తన కుటుంబసభ్యుల వద్దకు చేర్చిన కమిషనర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భం గా సీపీ మాట్లాడుతూ విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిప్రజలను మోసగిస్తున్న ఏజెంట్లు గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్టు చెప్పారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి


విద్యార్థికి బహుమతి అందచేస్తున్న అతిథులు

సీతంపేట, ఆగస్టు 9: పర్యావరణాన్ని కాపాడుకోవాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని బీవీకే కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రత్నం మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. మనకు 40 శాతం నుంచి 80 శాతం ఆక్సిజన్ ఇస్తున్న సముద్రాలను కాపాడుకోవాలన్నారు. కళాశాల సంస్థ కార్యదర్శి రామ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణహితంగా జీవించాలన్నారు. ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే సమస్త జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. పోటీలో విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రత్న శేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలి: ఎస్ఐ

సీతంపేట, ఆగస్టు 9: విద్యార్థులు నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగాలని నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ క్రైం ఎస్ఐ భాస్కరరావు పిలుపునిచ్చారు. సీతంపేట మధురానగర్‌లోని పొలాక్స్ స్కూల్‌లో ఇండిపెండెంట్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను, మెడల్స్‌ను ఎస్ఐ అందచేశారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

5న విశాఖలో రెవెన్యూ మంత్రి జెండా ఆవిష్కరణ

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జాతీయ పతాకం ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఆగస్టు 15న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జాతీయ పతాకం ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇంకా జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రుల నియామకం జరగలేదు. ఈ నేపథ్యంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జెండా ఆవిష్కరించనున్నారు. అయితే స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనున్నందున జిల్లాలో కోడ్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి ప్రసంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్తావన లేకుండా సాగనున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై శకటాల ప్రదర్శన, ఆస్తుల పంపిణీ, పలు విభాగాల స్టాళ్ల ఏర్పాటు కూడా ఉండవు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంసాపత్రాలు అందజేత ఉంటుంది.

అవినీతిరహితంగా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతాం

» సూపరింటెండెంట్ శివానంద


సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, ఆర్ఎంవో

మహారాణిపేట, ఆగస్టు 9: కేజీహెచ్‌లో అవినీతి, లంచాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఆస్పత్రిసూపరింటెండెంట్ డాక్టర్ శివానంద తెలి పారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావే శంలోఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదా యిని పేరొందిన కేజీహెచ్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్యులు, రోగుల మధ్య అనుబంధంపెంపొందేందుకుకృషిచేస్తున్నట్టుచెప్పా రు.

ఫిర్యాదులకు ఫోన్ నెంబర్లు ఇవీ..

రోగులు ఆస్పత్రిలో పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై కలెక్టరేట్‌లో కమాం డ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఫోన్: 0891-2590100, 0891-2589102 నంబర్లకు సమాచారమిస్తే, అందుకు బాధ్యులపై వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీహెచ్‌లో జనన, మరణ ధ్రువపత్రాలు జారీ విధానాన్ని క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. మృతుల విషయంలో కుటుంబ సభ్యులు చేసే క్లయిమ్‌లలో స్పష్టత ఉండటంలేదని, ఆధార్, తదితర ధ్రువీకరణ పత్రాల్లో వివరాలు స మగ్రంగా లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కేజీహెచ్‌లో మహా ప్ర స్థానం వాహనాల వివరాలు అందరికీ తెలిసే విధంగా ఏర్పా ట్లు చేస్తున్నామన్నారు. క్యాజువాలిటీ వార్డు నిర్వహణలో మరి న్ని సంస్కరణలు తీసుకురానున్నట్టు చెప్పారు. ఆసు పత్రిలో వాహనాల రాకపోకలపై కఠిన నిబంధనలు అమలు చేస్తామని చెప్పారు. పరిసరాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరుస్తామని తెలిపారు. రోగులకు మరింత మెరుగైన సేవలకు కృషి చేయనున్నట్టు వివరించారు. పోస్టరు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్ఎంవో దవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిర్యాదు బాక్స్‌లు ఉండాలి

» జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి వెంకటశేషమ్మ


మాట్లాడుతున్న వెంకట శేషమ్మ

అక్కయ్యపాలెం, ఆగస్టు 9: భవిత కేంద్రం ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేసి, సమస్యలుంటే పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట శేషమ్మ సూచించారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్‌కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రాన్ని ఆమె సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, మౌలిక వసతులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడు తూ భవిత కేంద్రం విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేసి, ఫిర్యాదుల బాక్సు పెట్టాలన్నారు. ఈ బాక్స్ 15 రోజులకొకసారి ఎంఈవో తెరిచి సమస్యలుంటే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ కోఆర్డినేటర్ గీత, మండల విద్యాశాఖాధికారులు రామారావు, బాలామణి, ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.లక్ష్మీనరస, భవిత కేంద్రం ఉపాధ్యాయులు జగదాంబ, శారద, ఈఆర్టీలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్‌బాబు జన్మదిన వేడుకలు


అన్నసమారాధనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, ఆగస్టు 9: టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను విశాఖ సిటీవైడ్ సూపర్‌స్టార్ కృష్ణ అండ్ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సరస్వతి పార్కు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేశారు. పేదలకు అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది చిన్నారులకు ప్రాణదానం చేసిన మహేష్‌బాబు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రమణ, సోంబాబు, గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న అభిమానులు

అల్లిపురం: స్థానిక 32 వార్డు నేరెళ్లకోనేరు వద్ద మహేష్ బాబు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొని ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కేకు కట్ చేసి అభిమానులకు పంచారు.

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం మెట్టు ఆటో స్టాండ్ వద్ద కంచరపాలెం ఏరియా కృష్ణ &మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలు,పాదచారులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తోట నగేష్, కార్యదర్శి రవి, బుల్లిబాబు, గణేష్, శ్రీను, కిరణ్, వినోద్ పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరికి ఘనంగా శ్రావణం పూజలు

» ముత్యాల చీరలో అమ్మవారి అలంకరణ


అలంకరణలో కన్యకాపరమేశ్వరి

మహారాణిపేట, ఆగస్టు 9: వన్‌టౌన్ కురుపాం మార్కెట్‌లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావ ణ శు క్రవారం పురస్కరించుకుని అమ్మ వారు ముత్యాల చీర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూ ల విరాట్‌కు పాలు, పెరుగు,తేనె, గంధం, పసుపు, కుంకుమ, పండ్ల రసాల తదితర 108 రకాల ద్రవ్యాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ముత్యాల చీరతో అలం కరణలో భక్తులకు దర్శనం కల్పించారు. సుమారు 200 మంది మహిళలు కుంకుమ పూజలు, లలితా సహస్రనామ పారాయణం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అరిశెట్టి దిన కర్, పెనుగొండ కామరాజు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.


వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం

మహారాణిపేట, ఆగస్టు 9: ఆయుర్వేదం వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు పి. కృష్ణన్ తెలిపారు, శుక్రవారం జిల్లా పరిషత్ సమీపంలోని సమావేశమం దిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ వైరల్ జ్వరాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఆయుర్వేదం చికిత్స ద్వారా రోగనిరోధక శక్తి పెంపొం దుతుందన్నారు. కోవిడ్ -19 యాడ్ ఆన్ థెరపీ చికిత్సను ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆమోదించిదని తెలి పారు. ఆయుర్వేదంతో ఎటువంటి దుష్ప్రబావాలు ఉం డవని తెలిపారు. ఈ సందర్భంగా పలు వ్యాధులపై పనిచేసే మందులు శాస్త్రీయ నామాలను వివరించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా కాన్వాస్ ప్రారంభం


జాతీయ జెండాతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట, ఆగస్టు 9: జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా విశిష్టతను తెలిపే ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంబంధిత సైన్ బోర్డుపై తొలి సం తకం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్, డీఆర్‌వో మోహ న్‌కుమార్, టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫణి, జ్ఞానవేణ తదితరులు సంతకాలు చేశారు . హర్ ఘర్ తిరంగా విశిష్టతను తెలుపుతూ ఇందులో ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు అనంతరం అధికారులు జాతీయ పతాకంతో సెల్ఫీలు తీసుకున్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఉపేంద్ర

జ్ఞానాపురం, ఆగస్టు 9: జ్ఞానాపురం సెయింట్‌జోసెఫ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర పాల్గొని డ్రగ్స్ మత్తు పదార్థాల వాకడం వల్లే కలిగే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. అనేక మంది యువత మత్తుకు బానిసై భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేరు. డ్రగ్స్ నియం త్రణకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.దాసు, ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్, మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియాంక పాల్గొన్నారు.

పాఠశాలలో అనధికార కార్యకలాపాలపై ఫిర్యాదు

సీతంపేట, ఆగస్టు 9: రైల్వే న్యూకాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల, కేఎన్ఎం బాలికల హైస్కూల్ మైదానంలో అనధికారంగా కొంత మంది వాకర్స్ క్లబ్ పేరుతో పలు కార్యకలాపాల పేరిట వ్యాపారం సాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలివి.. పాఠశాల మైదానంలో అనధికారంగా కొందరు షెడ్లు నిర్మించి జీవీఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. దీని వల్ల విద్యార్థులు ఆడుకునే వీలుండడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ నిర్వాహకులు రాత్రులు కూడా కార్యకమాలు చేపట్టడంతో పాఠశాలలోని సామగ్రికి భద్రత లేకుండా పోయిందన్నారు. దీనిపై ప్రశ్నించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కె.చరణ్‌కుమార్, ఉగిన్న హరినాథ్, కన్నం వెంకట సత్యగురు, గోవింద్ విద్యార్థుల ఎదుట దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడినట్టు చెప్పారు. తమకు వారి నుంచి రక్షణ కల్పించడంతో పాటు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులను హెచ్ఎం కోరారు.విచారణ చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం


అవగాహన కల్పిస్తున్న జెడ్సీ ఆర్జీవీ కృష్ణ

మర్రిపాలెం, ఆగస్టు 9: పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని జోన్-5 జెడ్సీ ఆర్జీవీ కృష్ణ అన్నారు. శుక్రవారం 53వ వార్డులో డ్రైడే డ్రైడే కార్యక్ర మంలో భాగంగా పలు కాలనీలో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు, చెత్తాచెదారాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాన్నారు. ఇంటికి వచ్చే పారి శుధ్య కార్మికులకు తడిపొడి చెత్తలను వేర్వేరుగా అందజేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సహాయ వైద్యాధికారి సునీల్‌కుమార్, ఎస్.ఎస్.జనార్దన్, మలేరియా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మలేరి యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'టౌన్ ప్లానింగ్ అధికారిపై ఏసీబీకి ఫిర్యాదు'

జగదాంబ కూడలి, ఆగస్టు 9: జీవీఎంసీ జోన్ 4 టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్ ప్రసాద్‌నూ ఏసీబీ ఫిర్యాదు చేయనున్నట్టు 39వ వార్డు కార్పొరేటర్ సాదిక్ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. వినయ్ ప్రసాద్ అవినీతికి అడ్డూ అదుపులేకుండా పోయిందని ఆరోపించారు. వైసీపీ నేతల అండదండలతో పలు అవినీతి చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇళ్ల నిర్మాణాల్లోఅక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జోన్ 3 పరిధిలో అపార్టుమెంట్స్‌కు టౌన్ ప్లానింగ్ అధికారిగా అనేక దందాలకు పాల్పడారన్నారు. రోడ్డువిస్తరణలోనూ ఇదే ధోరణి అవలంబించారన్నారు.



CLASSIFIEDS

FLATS FOR SALE

★ Ready to Occupy 2BHK 1030 Sft East & West Facing Flats for Sale & Pollutions Free Zone in Highway Facing Layout at TAGARAPUVALASA, Cont : 9866746418. AJG_2136

PLOT FOR SALE

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్ హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర : 7731076666 AJB_55

For Advertisement Contact : 9963231176 9966165093

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

పెళ్లి ఊరేగింపులో గొడవ....

సీతంపేట, ఆగస్టు 9: సీతంపేటలో పెళ్లి ఊరేగింపులో యువకుల మధ్య గొడవ జరిగింది. ఊరేగింపులో డీజే సమయంలో తోపులాట చోటుచేసుకుని ఒక్కరినొకరు కొట్టుకున్నారు. సమాచారం మేరకు సీ ఐ ఎస్.రమేష్, ఎస్ఐ ధర్మేంద్ర వెళ్లి తగదాలేకుండా చర్యలు చేపట్టారు.

12 నుంచి సీబీఎస్ఈ పరీక్షలు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

కంచరపాలెం, ఆగస్టు 9 : నగరం పరిధి ఆర్పీపేట, మాధవధార ఉన్నత పాఠశాల్లో నూతనంగా ప్రవేశ పెట్టిన సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులకు ఈనెల 12వ తేదీ నుంచి బేస్‌లైన్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తొలిసారిగా పదోతరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఈ పరీక్షలు జరగనుండడంతో గోపాల పట్టణం మండల విద్యాశాఖాధికారి అంబడి సోమేశ్వరరావు శుక్రవారం ఆర్పీపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాల నుంచి ఈ ఏడాది పదోతరగతి చదువుచున్న 168 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఎంఈవో ఈ విద్యార్థులతో శు క్రవారం ముఖాముఖి నిర్వహించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా ట్యాబ్‌లు ద్వారా పరీక్షలు రాయాల్సి ఉంటుందని సూచనలు చేశారు. ఆర్పీపేట, మాధవధార, గోపాలపట్టణం (బాలురు), ఏపీ రెసిడెన్సియన్ స్కూల్ (మేఘాద్రిగెడ్డ తదితర నాలుగు పాఠశాలల్లో ఈనెల 12 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆర్. శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు గెలుపుతో మొక్కు తీర్చుకున్న విభిన్న ప్రతిభావంతుడు


తిరుపతి కొండపై కాలినడకన వెళ్తున్న టీడీపీ నాయకుడు వాసు

సీతంపేట, ఆగస్టు 9: ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిచి, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో విశాఖ పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల కమిటీ అధ్యక్షుడు ఇసరపు వాసు తిరుపతి వెంకన్నకు మొక్కుకున్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు అధికారంలోకి రావాలని ఆయన మొక్కుకున్నారు. ఈమేరకు ఆయన శుక్రవారం కుటుంబంతో తిరుపతికి వెళ్లి మెట్ల మార్గన కాలినడకన మొక్కు తీర్చుకున్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, మంత్రుల పోస్టర్‌ని ప్రదర్శించారు.

డీఎఫ్ఓ అనంత శేఖర్ బదిలీ

విశాఖపట్నం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అనంత శేఖర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ విభాగం జాయింట్ సెక్రటరీగా బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

డాబాగార్డెన్స్, ఆగస్టు 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్‌లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింధూర ఎడ్యుకేషన్ అకాడమీ ప్రొఫెసర్ డీకే రెడ్డి తెలిపారు. డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుని వారి ఉన్నత విద్యాభ్యాసంనకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. సమావేశంలో జనసేన నాయకులు రాజగౌడ్‌యాత,ఉమామహేశ్వరరావు, డబ్బేరుకుమారస్వామి, సూరిబాబు ఉన్నారు.

సమస్యలు పార్క్

... 5వ పేజీ తరువాయి

అంటే కుదరదని అధికారులు తేల్చి చెప్పారు.

తరచూ విద్యుత్ సమస్యలు

రుషికొండ ఐటీ పార్కులో తరచూ విద్యుత్ సమస్యలు వస్తున్నాయని, దీనివల్ల డేటా బ్యాకప్ పోతున్నదని, జనరేటర్‌కు మారడానికి ఏర్పాటు చేసుకున్న ఆటో స్విచ్‌లు పాడైపోతున్నాయని, అవి స్థానికంగా అందుబాటులో ఉండడం లేదని, రిపేర్ చేయించుకోవడానికి వ్యయంతో పాటు వారం రోజుల సమయం పడుతున్నదని కంపెనీల ప్రతినిధులు ఆరోపించారు. ఈ సమావేశానికి హాజరైన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ మాట్లాడుతూ సమీపంలో సబ్ స్టేషన్ లేకపోవడం వల్ల ఎక్కడ ఏ సమస్య వచ్చినా కొద్దిసేపు విద్యుత్ సరఫరా ఆపాల్సి వస్తోందని, అయితే ఇలా ఎక్కువసార్లు, ఎక్కువ సమయం ఆపకుండా తక్కువ సమయంలోనే తిరిగి సరఫరా వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఐటీ పార్కుకు సమీపాన ఒక సబ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.

ఆకలేస్తే కారు షెడ్‌కు వెళ్లాల్సిందే

ఐటీ పార్కుకు రోజూ నాలుగు వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. హిల్-2, హిల్-3 జంక్షన్ల సమీపానున్న హోటల్ తప్పితే అక్కడ ఇంకే రెస్టారెంట్లు లేవు. ఆ హోటల్‌లో కాసింత ధరలు అధికం. ఇది పగలు మాత్రమే ఉంటుంది. సాయంత్రం ఆరు గంటలు దాటిన తరువాత ఎవరికైనా ఆకలేస్తే తినడానికి ఏమీ దొరకదు. మళ్లీ నాలుగు కిలోమీటర్ల దూరానున్న కారుషెడ్ జంక్షన్‌కు వెళ్లాల్సిందే. లేదంటే ఇటువైపు సాయిప్రియ రిసార్ట్ జంక్షన్‌కు రావలసిందే. కనీసం ఏదో ఒక ప్రైవేటు సంస్థతో క్యాంటీన్ తరహాలో రెస్టారెంట్ ఏర్పాటుచేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

పనిచేయని సీసీ టీవీ కెమెరాలు

పోలీసులు ప్రతి ప్రాంతంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. రాత్రిపూట కూడా విధులు నిర్వహిస్తున్న ఈ ప్రాంతంలో సీసీ టీవీ కెమెరాలు పనిచేయడం లేదు. చాలా ప్రాంతాల్లో కెమెరాలు కూడా లేవు. అదేవిధంగా ప్రధాన మార్గంలోనే రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదు. ఈ సమస్యలను ఉన్నత స్థాయి సమావేశంలో కంపెనీల ప్రతినిధులు ప్రస్తావిస్తే..వీటిని ఐలా ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు. కంపెనీలన్నీ కార్పొరేషన్‌కు కాకుండా ఐలాకు పన్నులు చెల్లిస్తున్నందున, అక్కడ అవసరమైన నిధులు ఉన్నాయని, ఐలాకు ఎన్నిక నిర్వహించుకొని, ఆ కార్యవర్గంతో పనులు చేయించుకోవాలని సూచించారు. ఐటీ శాఖ మంత్రి విశాఖపట్నం పర్యటనకు వచ్చేలోపు పార్కులో సమస్యలు పరిష్కరించాలని, మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగుల కోసం ఐలా ద్వారానే మినీ బస్సు ఒకటి కారుషెడ్ నుంచి నడుపుకొనే ప్రయత్నం చేయాలన్నారు.

ఎన్నికల కోడ్ ముగియగానే రెండు బస్సులు

ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అది ముగియగానే నగరం నుంచి రెండు బస్సులను బీచ్ రోడ్డు మీదుగా ఐటీ పార్కుకు నడుపుతామని ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. కారుషెడ్ నుంచి నడిపితే సరైన ఆక్యుపెన్సీ ఉండడం లేదన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై కూటమి కసరత్తు

... 5వ పేజీ తరువాయి

జిల్లాల అధ్యక్షులు గండి బాబ్జీ, బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా నాగజగదీశ్వరరావు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఇదిలావుండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నుంచి పోటీ చేయడానికి తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ, పీలా గోవింద సత్యనారాయణ, మాడుగుల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పీవీజీ కుమార్, బత్తుల తాతయ్యబాబు సిద్ధంగా ఉన్నారు. ఇంకా బైరా దిలీప్ చక్రవర్తి పేరు కూడా పరిశీలనలో ఉంది.

కాలుష్యంపై కన్నెర్ర

... 5వ పేజీ తరువాయి

మూడు గోదాములు నిర్మించింది. నాలుగో గోదాము నిర్మాణ దశలో ఉంది. అయితే బొగ్గు నిల్వ కోసం నిర్మించిన మూడు గోదాములను పూర్తిగా వినియోగించడం లేదని పీసీబీ గుర్తించింది. గోదాముల్లోనే బొగ్గు నిల్వ చేయాలని, ఆరుబయట ఉండే నిల్వలపై పటిష్టంగా టార్పాలిన్లు కప్పాలని ఆదేశించింది. పోర్టు నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరిశ్రమలకు బొగ్గును రైలు వ్యాగన్ల ద్వారా కాకుండా రోడ్డు మార్గాన రవాణా చేస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు పాటించడం లేదని తప్పుబట్టింది. పోర్టు పరిసరాల్లో ఈ ఏడాది ఏప్రిల్‌లో పీఎం 10 (సూక్ష్మ ధూళి కణాలు)...అయితే 163 (సగటు 100 ఉండాలి), పీఎం-2.5 (సూక్ష్మ ధూళి కణాలు)...71 (సగటున 60 నమోదుకావాలి)గా నమోదైన విషయాన్ని గుర్తించింది. ప్రతిరోజు పోర్టు పరిసరాల్లో స్ప్రింక్లర్లతో నీటిని స్ప్రే చేయాలని, బొగ్గు రవాణా సమయంలో ధూళి వెలువడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

ఇంకా విశాఖ ఉక్కు కర్మాగారంలో ఇటీవల యాష్‌ప్యాండ్ లీకైన నేపథ్యంలో కాలుష్యం తీవ్రతపై పీసీబీ విచారణ చేపట్టింది. యాష్‌ప్యాండ్ నుంచి లీకులు అరికట్టినా భవిష్యత్తులో అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించింది. అచ్యుతాపురం సెజ్‌లోని వసంత్ కెమికల్స్‌లో గత నెలలో జరిగిన ప్రమాదంపై పీసీబీ విచారణ చేపట్టింది. అచ్యుతాపురం సెజ్ నుంచి వ్యర్థాలు బయటకు వస్తున్నట్టు ఆరోపణ వస్తున్నందున ప్రధాన ద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, చెక్‌పోస్టు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. గత నెలలో పెదగంట్యాడ మండలం గంగవరం సమీపంలో సముద్రానికి వెళ్లే కాలువలో ద్రవ వ్యర్థాలు పారబోసేందుకు యత్నించగా పీసీబీ అధికారులు పట్టుకున్నారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు, దాని మూలాల కోసం రాంకీ ఫార్మాసిటీలో కెమికల్స్ ఉత్పత్తి చేసే కంపెనీలపై దృష్టిపెట్టాలని నిర్ణయించారు. అలాగే పరవాడ మండలం పెదముషిడివాడలో ద్రవ వ్యర్థాలు పారబోసిన వ్యవహారంపై పోలీసుల నుంచి విచారణ నివేదిక తీసుకుని దాని ప్రకారం చర్యలు తీసుకోవాలని పీసీబీ నిర్ణయించింది.

రైల్వే స్టేషన్లలో డిజిటల్ పేమెంట్లు

... 5వ పేజీ తరువాయి

చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కొనుగోలుకు ఇబ్బంది లేకుండా 'యుటీఎస్' యాప్ ద్వారా తీసుకోవచ్చునన్నారు.

పార్కింగ్, ఫుడ్ కౌంటర్లలోను

ఈ డిజిటల్ పేమెంట్లు కేవలం టికెట్ కోసమే కాకుండా స్టేషన్ ఆవరణలో ఎటువంటి చెల్లింపులకైనా ఉపయోగించుకోవచ్చు. వాహనాలు పార్కింగ్ చేసుకునే చోట, ఆహార పదార్థాలు కొనే ఫుడ్ స్టాల్స్ వద్ద కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని సందీప్ తెలిపారు.

జీవో 217 రద్దుపై హర్షం

భీమునిపట్నం, ఆగస్టు 9 : మత్స్యకారుల జీవన శైలిని, దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే జీవో నంబరు 217ను రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన బీచ్ రోడ్‌లో వున్న పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ జీవోను అమలు చేయడం వల్ల వేలాది మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయని చెప్పారు. చెరువులు, జలాశయాలపై ఆధారపడి జీవించిన మత్స్యకారులను గత ప్రభుత్వం నిట్టనిలువునా చీల్చిందని ఆరోపించారు. చెరువులు, జలాశయాలను బహిరంగ వేలం ద్వారా పాట పాడుకోవాలని జీవో తీసుకురావడంతో వేలాది మత్స్యకార కుటుంబాలు దిగాలు పడిపోయాయని తెలిపారు. సీం చంద్రబాబు జీవోను రద్దు చేయడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

స్కూల్ కమిటీ సభ్యులకు సన్మానం

కొమ్మాది, ఆగస్టు 9 : స్కూల్ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన వారిలో ఎక్కువ శాతం మంది టీడీపీ సానుభూతిపరులు ఉండడం శుభపరిణామం అని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. 5వ వార్డు పరిధిలోని ఎన్నికల్లో గెలిచిన స్కూల్ కమిటీల ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఆయన వార్డు కార్యాలయంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకట రమణ, బోయి రమాదేవి, ఈగల రవి, కొండపు రాజు, కురుమోజి గోవిందరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై దృష్టిసారించాలి

ఎంవీపీ కాలనీ,ఆగస్టు 9 : పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా బాల్య వివాహాలు జరగకుండా అధికారులు దృష్టిసారించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టిసారించాలని, వధువుకు 18, వరుడికి 21 ఏళ్లు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు జరిగేలా చూడాలని చెప్పారు.

మాజీ సీఎం బుద్ధదేవ్ మృతి పట్ల నివాళి

తగరపువలస, ఆగస్టు 9 : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతి ఆ రాష్ట్ర ప్రజలతో పాటు సీపీఎం పార్టీకి తీరని లోటని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం చిట్టివలస సీపీఎం కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి మూర్తి మాట్లాడుతూ 2001 నుంచి 2011 వరకు బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన కార్మికులు, పేదల కోసం అనేక సంస్కరణలు చేపట్టారని కొనియాడారు. అనంతరం పలువురు భట్టాచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగరాణి, నరసింగరావు, ఎస్. అప్పలనాయుడు, ప్రజా సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

తగరపువలస, ఆగస్టు 9 : బంగ్లామెట్ట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీడీపీ, జనసేన నాయకులు శుక్రవారం నోట్ పుస్తకాలు, తువ్వాళ్లు పంపిణీ చేశారు. వీటి విలువ సుమారు రూ. 10 వేలు ఉంటుందని, జనసేన నాయకురాలు పి.భువనేశ్వరి, టీడీపీ నాయకుడు సూరిబాబు సంయుక్తంగా వీటిని సమకూర్చినట్టు పాఠశాల హెచ్‌ఎం అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ షర్మిల, వైస్ ఛైర్మన్ పి. ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమనీయం.. అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం,ఆగస్టు 9 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. వేకువజామున సుప్రభాత సేవ అనంతరం ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించిన అర్చకులు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు.

రైతులు ఆధార్, ఫోన్ నంబర్లు ఇవ్వాలి

విశాఖపట్నం, ఆగస్టు 9 : ఆనందపురం పీఏసీఎస్‌లో సభ్యత్వం ఉన్న రైతులు ఆధార్ జెరాక్స్, ఫోన్ నంబర్‌ను కార్యాలయంలో అందజేయాలని పర్సన్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.

సినిమా గైడ్

- **కమిటీ కుర్రోళ్ళు :** శరత్, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), మోహిని (గాజువాక),
- **తుఫాన్ :** జగదాంబ, కిన్నెర, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-1 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ).
- **భవనమ్ :** మెలోడి, శ్రీకన్య, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మి (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి),
- **సింబా :** జగదాంబ, కామేశ్వరి, మోహిని (గాజువాక)
- **సూపర్‌డీలక్స్ :** జగదాంబ, మోహిని (గాజువాక)
- **సంఘర్షణ :** క్రాంతి
- **బడ్డీ :** సౌజన్య (గోపాలపట్నం), గణేష్ (తగరపువలస)
- **శివం భజే :** లక్ష్మీకాంత్ (గాజువాక)
- **రాయన్ :** శారద, సంగం, శ్రీకన్య-2 (గాజువాక)
- **కల్కి :** శ్రీరామ, కన్య (గాజువాక), సప్తగిరి(తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 36, టమాటా 28, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 28, బెండకాయలు 18, పచ్చిమిర్చి 48, కాకరకాయలు 42, బీరకాయలు 30, ఆనపకాయలు 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 26, క్యారెట్ 30, దొండకాయలు 36, బంగాళదుంపలు 36, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 46, అల్లం (పాతది) 140, బరబటి 30, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 82, గోరుచిక్కుడు 34, దోసకాయ 20, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 64, పొటల్స్ 30, కీరదోస 30, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 42, చిలగడదుంపలు 44, కంద 64, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	430
విజయనగరం	434
శ్రీకాకుళం	434

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	78
ఫారం ధర	--	98
విత్ స్కిన్	--	166
స్కిన్‌లెస్	--	176

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..




కొమ్మాది అష్టలక్ష్మీ దేవాలయంలో భక్తులు, పద్మనాభం ఆలయంలో విశేష అలంకరణలో లక్ష్మీదేవి



అప్పన్న ఆలయంలో కుంకుమార్చన

ఆలయాల్లో శ్రావణ పూజలు

- అప్పన్న సన్నిధిలో లక్ష కుంకుమార్చన
- అనంతుని క్షేత్రంలో లక్ష్మీదేవికి అభిషేకాలు

సింహాచలం, ఆగస్టు 9 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా సింహవల్లీ తాయార్ సన్నిధిలో శుక్రవారం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా బేడా మండపంలోని అమ్మవారి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు ముగించి సింహవల్లీ తాయార్, చతుర్భుజి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో పురోహితులు కరి సీతారామాచార్యులు సంకల్పించారు. శాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. తరువాత లక్ష్మీ సహస్ర నామావళిని పదిసార్లు పఠించగా పదిమంది అర్చక స్వాములు కుంకుమతో అర్చనలు చేశారు.మంత్ర పుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు శేషవస్త్రాలు, వేదాశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 5 గంటలకు అమ్మవారి సన్నిధిలో ఆర్జిత సహస్రనామార్చన నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : అన్నంరాజునగర్‌లో ఉన్న అష్టలక్ష్మీ దేవాలయంలో శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా లక్ష్మీనారాయణులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులతో అష్టలక్ష్మీ హోమం నిర్వహించారు. అలాగే గరుడ పంచమి పురస్కరించుకుని ఆలయంలోని గరుడాళ్వార్‌కు పంచామృత, సుగంధ జలాభిషేకం జరిపి, మహిళలతో సామూహిక పారాయణం చేశారు. చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో కూడా శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణ చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, తదిత రులు పాల్గొన్నారు.

వెంకోజీపాలెం : శ్రావణ మాసం మొదటి శుక్రవారం అమ్మవారి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే మహిళలు ఆలయాల వద్ద బారులు తీరారు. హెచ్‌బీ కాలనీలో కనక దుర్గా ఆలయం, గాయత్రి ఆలయం, కొత్త వెంకోజీపాలెంలో రాజరాజేశ్వరి ఆలయంలో మహిళలు పూజలు చేశారు.

అనంతుని క్షేత్రంలో...

పద్మనాభం : పద్మనాభంలోని అనంత పద్మనాభుని క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంతీమాధవస్వామి ఆలయ ఆవరణలో వేంచేసిన లక్ష్మీదేవికి అర్చకుడు సీతారామాంజనేయస్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక వస్త్రాలు, పూలమాలలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపారు. కోరాడ పంచాయతీ గెద్దపేట లక్ష్మీ గణపతి సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కూడా పూజలు, అభిషేకాలు చేశారు.



స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన కుర్చీలు, బెంచీలు

పరిశుభ్రంగా భీమిలి పోలీస్ స్టేషన్

భీమునిపట్నం, ఆగస్టు 9 : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణను అధికారులు సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వివిధ సమస్యలపై స్టేషన్‌కు వచ్చే వారికి కుర్చీలు, బెంచీలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు వివిధ మొక్కలు వేసి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తున్నారు. ఎస్‌ఐ డి. రమేష్ ఆధ్వర్యంలో ఈ సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో పట్టుబడిన బైక్‌లు, కార్లు, ఆటోలు ఏళ్ల తరబడి పడి వుండేవి. సీపీ ఆదేశాల మేరకు వాటిని పీఎంపాలెంలోని వాహనాల యార్డుకు తరలించారు. దీంతో విశాలంగా ఉన్న ఆవరణాన్ని శుభ్రం చేసి, మొక్కలు వేస్తున్నారు.

వృక్షా బంధన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరించిన జూ క్యూరేటర్ నందనీ సలారియా

ఆరిలోవ, ఆగస్టు 9 : జూపార్కులో ఈనెల 17న వృక్షా బంధన్ పేరిట పర్యావరణహిత రాఖీలు తయారు చేయనున్నట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా తెలిపారు. శుక్రవారం ఆమె జూపార్కులో వృక్షా బంధన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకో ఫ్రెండ్లీ రాఖీలు తయారు చేయడానికి ఆసక్తి గల వారు జూపార్కుకు రావాలని పిలుపునిచ్చారు. రాఖీలు తయారు చేయడానికి అవసరమైన సామగ్రి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జి. మంగమ్మ, దివ్య జేవీ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

13న సింహగిరి గ్రామ దేవతల వార్షిక పండుగ

సింహాచలం, ఆగస్టు 9 : వరాహలక్ష్మీనృసింహస్వామి సోదరీమణులు ఉమామహేశ్వరి పాదాలమ్మ, పుట్ట బంగారమ్మ వార్షిక పండుగ ఈనెల 13న నిర్వహించనున్నట్టు ఈఓ సింగాల శ్రీనివాసమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 12న రాత్రి తొలేళ్ల ఉత్సవం, 13న అనుపోత్సవం ఉంటుందన్నారు. పండుగల సందర్భంగా 13న మధ్యాహ్నం 2.30 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనాలు లభిస్తాయని చెప్పారు. అలాగే 14న సుప్రభాత సేవ, ప్రభాతారాధన టికెట్ల విక్రయాలను రద్దు చేస్తున్నట్టు తెలిపారు.

వైభవంగా తిరువీధి



బేడా మండపంలో తిరువీధి

సింహాచలం, ఆగస్టు 9 : అప్పన్న ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సాయంత్రం అమ్మవార్ల బేడా మండప తిరువీధి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చతుర్భుజి అమ్మవారు, సింహవల్లీ తాయార్ అమ్మవార్ల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో అధిష్ఠింపజేశారు. ఆలయ విద్వాంసుల సన్నాయివాద్యాలు, పండితుల వేద పఠనాల నడుమ బేడా మండపంలో సుమారు గంటకుపైగా తిరువీధి ఉత్సవం జరిపారు. మార్గమధ్యలో అష్టదిక్పాలకులకు పూజలు చేసి నీరాజనాలిచ్చారు.

'ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం ఖాయం'

సిరిపురం, ఆగస్టు 9 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సిరిపురంలోని ఓ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అరాచకాలు, అన్యాయాలు భరించలేక వంశీకృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారన్నారు. వైసీపీకి చెందిన కార్పొరేటర్లు కూటమిలో చేరడం, అనుకూలంగా ఓటు వేయడం వెనుక వంశీ కీలకంగా వ్యవహరించారని చెప్పారు. ఈనేపథ్యంలో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైసీపీకి ఘోర పరాభావం తప్పదని హెచ్చరించారు.



బీచ్‌రోడ్డులో ర్యాలీ చేస్తున్న గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం



గాయకుడు దేవిశ్రీని సన్మానిస్తున్న ఆచార్యులు

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

రామ్‌నగర్, ఆగస్టు 9 : గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ బీచ్‌రోడ్డులో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, గిరిజన గ్రామాల్లో విద్య, వైద్య సేవలను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఉద్యోగ సంఘాల నాయకులు అంజడి రాజయ్య, బాకూర్ కరుణాకర్, గంగా భవానీ పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు దేవిశ్రీకి సన్మానం

వెంకోజీపాలెం : ఏయూ టీఎస్ఎల్ సమావేశ మందిరంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు తెలుగు శాఖ అధ్యక్షుడు అప్పారావు ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీకి ఘన సన్మానం చేశారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ సమస్య ఏదైనా తనదైన శైలిలో పాటలు పాడడంలో దేవిశ్రీ దిట్ట అని, అటువంటి ప్రజా గాయకుడ్ని సన్మానించడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు అరుణ్‌కుమార్, ఈశ్వరమ్మ, కన్నయ్య పాల్గొన్నారు. అలాగే ఏయూలోని ఆర్ట్స్ కళాశాల, పాలిటిక్స్ గ్యాలరీలో మూమెంట్ 21 ఆధ్వర్యంలోనూ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. విజయరామ రాజు, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సాల్మన్ బెన్నీ, స్టీల్‌ప్లాంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ మాటూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయకపోతే క్రమశిక్షణ చర్యలు

ఏయూ ఇన్‌చార్జి వీసీ శశిభూషణరావు

వెంకోజీపాలెం, ఆగస్టు 9 : ఏయూలో పలు విభాగాలను ప్రక్షాళన చేయడానికి ఇన్‌చార్జి వీసీ ఆచార్య శశిభూషణరావు శ్రీకారం చుట్టారు. విభాగ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులపై లోతైన విచారణ జరిపిస్తున్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ప్రిన్సిపాళ్లు, డీన్‌లు, విభాగాధిపతులు, సిబ్బందితో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. సీఎస్ఈ, ఐటీ విభాగాల బోధనేతర సిబ్బందిపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాస్తవాలు తెలుసుకున్నారు. తక్షణమే ఆయా విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్థాన చలనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది సిబ్బంది పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడం, విభాగ ప్రతిష్ట దెబ్బతినడం, తద్వారా వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నట్టు వీసీ దృష్టికి రావడంతో అటువంటి వారిపై కూడా చర్యలకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆకస్మిక తనిఖీలు జరుపుతామని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ శశిభూషణరావు

ప్రతి విభాగం శుభ్రంగా ఉండాలని, మొక్కలు నాటి సంరక్షించాలని చెప్పారు. అలాగే విభాగాల్లో ఎలక్ట్రికల్, సివిల్ మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



బీచ్‌రోడ్‌లో ఉమర్ ఆలీషా ఆశ్రమం రోడ్డు మధ్యలో పశువులు

రోడ్లపై విచ్చలవిడిగా పశువుల సంచారం

భీమునిపట్నం, ఆగస్టు 9 : రోడ్లపై పశువుల సంచారంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. భీమిలి నుంచి తగరపువలస వెళ్లే రహదారి, బీచ్‌రోడ్, దొరతోట రోడ్డులో ఆవులు, గేదెలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. కొన్నిసార్లు పశువులు కూడా మృతి చెందుతున్నాయి. ముఖ్యంగా రాత్రివేళ రోడ్లపై పశువులు కనిపించక ద్విచక్ర వాహనదారులు వాటిని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లపై పశువులు సంచరించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ కోతలతో అవస్థలు

మధురవాడ, ఆగస్టు 9 : మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు తరచూ విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం వస్తోందంటే భయపడుతున్నారు. ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు నిర్వహణ పనుల పేరుతో మధురవాడ, పీఎంపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో ప్రజలతో పాటు చిన్నతరహా పరిశ్రమల యజమానులు, దుకాణదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి శుక్రవారం ఇదేతంతు కొనసాగడంతో ఇది నిర్వహణ కోసమా ? లేదా అనధికారిక కోతా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఒకవైపు అధికారులు చెబుతుండగా, కొన్ని ప్రాంతాల్లో నిర్వహణ పనుల పేరుతో గంటల తరబడి సరఫరా నిలిపివేయడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సరఫరా ఉండదని అధికారులు కొన్నిసార్లు ముందుగా ప్రకటిస్తున్నా. వారు ప్రకటించిన ప్రాంతాలు కాకుండా ఆ పక్కనున్న లైన్లు నుంచి కూడా సరఫరా నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

ప్రమాదకరంగా ఫుట్‌పాత్ పలకలు



ఫుట్‌పాత్‌పై విరిగి ఉన్న పలక

ఆరిలోవ, ఆగస్టు 9 : జీవీఎంసీ 13వ వార్డులోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ రోడ్డుకు ఆనుకొని ఉన్న హెల్త్‌సిటీ నుంచి ముడసర్లోవ వైపు వెళ్తున్న మార్గంలో ఫుట్‌పాత్‌పై సిమెంట్ పలకలు విరిగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోజూ మహిళలు, వృద్ధులు, పిల్లలు ఈ ఫుట్‌పాత్‌పై నుంచి వాకింగ్ చేస్తుంటారు. పలకలు విరిగినచోట ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి విరిగిన పలకల స్థానంలో కొత్త పలకలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వినూత్న బోధనతో మెరుగైన ఫలితాలు

ఆరిలోవ, ఆగస్టు 9 : చినగదిలి మండలంలోని పైనాపిల్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ రవీంద్రబాబు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 3,4 తరగతులకు వెళ్లి విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. పిల్లలకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వినూత్నరీతిలో పాఠాలు బోధించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని చెప్పారు.

ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

ఆరిలోవ, ఆగస్టు 9 : తోటగరువు ఎర్నిదుర్గమాంబ ఆలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవ్వడంతో రెవెన్యూ అధికారులు శుక్రవారం అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. స్థల ఆక్రమణపై 'ఆంధ్రజ్యోతి'లో గతంలో వచ్చిన కథనానికి చినగదిలి తహసీల్దార్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రవీణ్ సిబ్బందితో వెళ్లి ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ సర్వే నెంబరు 72లో ఉన్న ఆ స్థలం గతంలో పశు సంవర్ధక శాఖకు ఇచ్చిన గెడ్డ పోరంబోకు అని తెలిపారు. అందులో పది సెంట్ల భూమి ఆక్రమణకు గురైనట్టు చెప్పారు.

'రాష్ట్రంలో అల్లర్లకు వైసీపీ కుట్ర'

వెంకోజీపాలెం, ఆగస్టు 9 : విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై ఆగంతకుల ముసుగులో వైసీపీ దాడి చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్‌బాబు ఆరోపించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహనీయుల విగ్రహాలపై దాడులు చేసి రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని వైసీపీ కుట్ర చేస్తుందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, గిరిజనులపై దాడులు జరిగితే ఆ పార్టీ నాయకులు ఎందుకు ధర్నాలు చేయలేదని ప్రశ్నించారు. హత్యా రాజకీయాలకు వైసీపీ పెట్టింది పేరని, విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆగంతకుల ముసుగులో వారే ధ్వంసం చేశా రని చెప్పారు.

అధ్వానంగా తునిపాలెం ప్రధాన రహదారి



రాళ్లు తేలి, గుంతలతో ఉన్న రహదారి

పద్మనాభం (రూరల్), ఆగస్టు 9 : మండలంలోని మద్ది పంచాయతీ శివారు గ్రామం తునిపాలెం ప్రధాన రహదారి పూర్తిగా శిథిలమైంది. రోడ్డు మొత్తం రాళ్లు తేలి, గుంతలు పడి ఉండడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతు న్నారు. ఈ రోడ్డు మీదుగా మద్ది, బాందేవుపురం, పద్మనాభం తదితర గ్రామాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. సుమారు మూడు కిలోమీటర్ల వరకు రోడ్డు కంకర తేలి, గుంతలు పడి ఉండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చిరు వర్తకుల ధర్నా



ధర్నా చేస్తున్న చిరు వర్తకులు, సీఐటీయూ నాయకులు

మద్దిలపాలెం, ఆగస్టు 9 : మద్దిలపాలెంలో చిరు వర్తకులకు ఉపాధి కల్పించాలని సీఐటీయూ జోన్ కార్యదర్శి పి. వెంకట్రావు డిమాండ్ చేశారు. మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆనుకుని ఉన్న దుకాణాలను తొలగించి ఆర్టీసీ యాజమాన్యం షాపులు నిర్మించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చిరు వర్తకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిలపాలెం రోడ్డు వెడల్పు చేసినప్పుడు అక్కడ తోపుడు బండ్లు తొలగిస్తే కార్మికులంతా పోరాడి హాకర్ జోన్ ఏర్పాటు చేసుకున్నారన్నారు.జోన్ తొలగించి ఆర్టీసీ యాజమాన్యం దుకాణాలు నిర్మించడం వల్ల చిరు వర్తకులు రోడ్డున పడతారన్నారు.